# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శనివారం
హైదరాబాద్
29.03.2025

సంపుటి : 15 సంచిక: 200
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## ఆర్సీబీ ఆల్‌రౌండ్ షో.. సూపర్ కింగ్స్ కంచుకోటలో ఘన విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రెండో విజయం సాధించింది. 17 ఏళ్లుగా చెపాక్ స్టేడియంలో ఓడిపోతూ వస్తున్న ఆర్సీబీ ఎట్టకేలకు జయభేరి మోగించింది. రజత్ పాటిదార్(51) మెరుపులకు జోష్ హేజిల్‌వుడ్(3-21), యశ్ దయాల్(2-18) సూపర్ బౌలింగ్ తోడవ్వడంతో సీఎస్కేకు ఓటమిని రుచిచూపించింది. ఆది నుంచి తడబడిన చెన్నై జట్టు 197 పరగుల ఛేదనలో 146కే పరిమితం అయింది. తొలి ఐపీఎల్ టైటిల్ కోసం నిరీక్షిస్తున్న బెంగళూరు మరింత ఆత్మవిశ్వాసం మూటగట్టుకుంది.

# స్థలం లేకున్నా ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి
- అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి
- బేస్ మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష చెల్లించాలి
- పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి
- జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,
- తాగునీటి పరిస్థితులపై మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి సమీక్ష
- గ్రామాలు, పట్టణాల్లో నీటి సమస్య రావొద్దని అధికారులకు సూచన



**చట్టం , హైదరాబాద్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంటిస్థలం లేని అర్హులకు ఇళ్లు కేటాయించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా ఆర్థికసాయం అందిస్తామన్నారు. పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బేస్‌మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారులకు తొలి విడతగా రూ. లక్ష చెల్లించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అంశాలపై మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి పొంగులేటి శుక్రవారం సెక్రటేరియట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించిన ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కాంగ్రెస్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని.. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని కలెక్టర్లు పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాలుగు విడతల్లో ప్రభుత్వమే చెల్లింపులు చేస్తుందన్నారు. బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే వెంటనే చెల్లింపులు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని డబుల్ బెడ్రూం ఇండ్లను వారికి కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే లబ్ధిదారులే వాటిని పూర్తి చేసుకోవాలని.. అందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు.

### తాగునీటి సమస్య రావొద్దు..

వేసవి దృష్ట్యా గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. కలెక్టర్లు ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. అధికారులు వారంలో మూడ్రోజులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. వచ్చే 3 నెలలు చాలా కీలకమని.. జనాలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. చెడిపోయిన బోర్లు, చేతిపంపులకు వెంటనే రిపేర్లు చేపట్టాలన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేయాలన్నారు. ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి జనాలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవిని ఆదేశించారు. వరంగల్ - కరీంనగర్ రూట్ లో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ లోని భద్రకాళి చెరువు పూడికతీత పనులను వానాకాలం ప్రారంభం అయ్యేలోపే పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్లానింగ్ తో వ్యవహరించాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బీ సెక్రటరీ హరిచందన, కుటుంబసంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ పాల్గొన్నారు.

## రోహిత్, కోహ్లీకి బీసీసీఐ షాక్!

- ఎ ప్లస్ నుంచి ఎలోకి రోహిత్, కోహ్లి!
- ఇప్పటికే టీ20లకు వీడ్కోలు పలికిన సీనియర్లు
- సెంట్రల్ కాంట్రాక్ట్‌లోకి శ్రేయాస్, కిషన్!



**చట్టం స్పోర్ట్స్ :** బీసీసీఐ త్వరలో ప్రకటించబోయే సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాతో స్టార్ క్రికెటర్లు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా ఎ ప్లస్ నుంచి ఎ జాబితాలోకి వచ్చే అవకాశాలున్నాయి. ఈ ముగ్గురు ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకడమే కారణం. మూడు ఫార్మాట్లలో దేశానికి ప్రాతినిధ్యం వహించే ప్లేయర్లకే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఎ ప్లస్ జాబితాలో చోటు దక్కుతుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈనెల 29న గౌహతిలో సమావేశం కానుంది. జూన్‌లో ఆరంభమయ్యే ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేయడంతో పాటు ఈ ఏడాది పురుషుల సెంట్రల్ కాంట్రాక్ట్ వివరాలను కూడా వెల్లడించే అవకాశం ఉంది. బీసీసీఐ క్రమశిక్షణ చర్యలకు గురై కాంట్రాక్ట్ పోగొట్టుకున్న స్టార్ ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ పేర్లు కూడా పరిశీలనకు రానున్నాయి. శ్రేయస్ పేరు చేర్చడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఇషాన్ గురించి మాత్రం సెలక్టర్లు చర్చించబోతున్నారు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన శ్రేయస్.. తాజాగా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. మరోవైపు దేశవాళీలో స్థిరంగా రాణిస్తున్న కిషన్.. తాజాగా ఐపీఎల్ 18లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున సెంచరీతో మెరిశాడు. యవ కెరటాలు నితీష్ కుమార్‌రెడ్డి, అభిషేక్ శర్మలకు కాంట్రాక్ట్ దక్కే ఛాన్స్ ఉంది.

**ఇంగ్లాండ్ సిరీస్‌కు హిట్‌మ్యాన్ దూరం**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇంగ్లాండ్ సిరీస్ ఆడటంపై సస్పెన్స్ కొనసాగుతోంది. పేలవ ఫామ్ కారణంగా ఆస్ట్రేలియా పర్యటనలో ఆఖరి టెస్టు తుది జట్టు నుంచి హిట్ మ్యాన్ వైదొలిగి అందరినీ ఆశ్చర్యపరిచాడు. టెస్టుల్లో ఇక అతడి కెరీర్ ముగిసినట్లే అప్పుడు అంతా అనుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును ముందుండి నడిపించాక.. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో తలపడే భారత జట్టుకు రోహితే కెప్టెన్ అని ప్రచారం జరుగుతుంది. అయితే ఆ టెస్టు సిరీస్ ఆడేందుకు రోహిత్ సుముఖంగా లేడని, ఈ విషయాన్ని సెలక్టర్లకు ఇప్పటికే స్పష్టం చేశాడని సమాచారం. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన రోహిత్ కేవలం 31 పరుగులే చేశాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు జట్టులో కొనసాగనున్నాడు. 45 రోజుల ఇంగ్లాండ్ పర్యటన జూన్ 20న హెడింగ్లీలో ఆరంభమయ్యే టెస్టుతో మొదలవుతుంది. అంతకుముందు మే, జూన్‌లో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడేందుకు భారతఎ జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. టెస్టు సిరీస్ సన్నాహకాల్లో భాగంగా నిర్వహించనున్న ఈ రెండు మ్యాచ్‌ల కోసం భారత టెస్టు జట్టులోని ప్రధాన ఆటగాళ్లు వెళ్లనున్నారని సమాచరం.

## ఏసీబీ వలలో డీఈఎంఓ

- రూ.30వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఆదిలాబాద్ జిల్లాలో ఘటన

**చట్టం , ఆదిలాబాద్:** ఓ ప్రైవేట్ మెడికల్ షాప్ యజమాని నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ అదిలాబాద్ జిల్లా ఎక్స్టెన్షన్ మెడికల్ ఆఫీసర్ (డిఇఎంవో ) రవి శంకర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ లో ఓ మెడికల్ షాపు యజమాని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే అబార్షన్ కోసం ఇటీవల మందులు సరఫరా చేశాడని వైద్యాధికారులు ఆ మెడికల్ షాప్ కు తాళం వేశారు. మెడికల్ షాపు తెరిపించడం కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రవిశంకర్ గతంలో నల్గొండ జిల్లా మాస్ మీడియా అధికారిగా పనిచేసి పనిష్మెంట్ పై ఆదిలాబాద్ వచ్చారు. జిల్లా కేంద్రంలోనే రెండు వారాల గడువులోనే ఇద్దరు జిల్లా అధికారులు ఏసీబీ వలలో చిక్కడం కలకలం రేపుతోంది. మన్నూరు సమీపంలోని గురజా గ్రామానికి చెందిన ఓ యువతి అబార్షన్ కోసం ఈ మెడికల్ షాప్ నుండే మందులు సరఫరా చేశారని కేసు నమోదు చేశారు. రూ.30వేలు లంచం ఇస్తేనే షాపు తెరిపిస్తామని బేరం కుదుర్చుకోవడంతో బాధితుడు ఆదిలాబాద్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం డీఎంహెచ్ ఓ కార్యాలయంలో జిల్లా మెడికల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎం.రవిశంకర్ కు రూ.30వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ కిరణ్ రెడ్డి పట్టుకున్నారు. నిందితుడు రవి శంకర్ ను అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.



## ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు మృతి

- సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో విషాదం
- తీవ్ర కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరిన తల్లి
- మిస్టరీగా పిల్లల మృతి ఘటన.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**చట్టం , సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద రీతిలో ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. తల్లి తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. స్థానిక సీఐ నరేశ్ కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లికి చెందిన చెన్నయ్య ఉపాధి కోసం కొంతకాలం కిందట సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ కు భార్యాపిల్లలతో కలిసి వచ్చాడు. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి ఉంటున్నాడు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రజిత స్టేట్ మెంట్ ను పోలీసులు తీసుకున్నారు. రాత్రి షాప్ నుంచి పెరుగు తెచ్చుకున్నామని.. అది తిన్న తర్వాత గొంతులో ఏదో పట్టుకున్నట్లు అయిందని.. ఆ తర్వాత ఏమైందో తెలియదని రజిత స్టేట్ మెంట్ లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాను ఎలాంటి విష పదార్థాలు చిన్నారులకు ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. చెన్నయ్య ఇంట్లో డస్ట్ బిన్ లో పెరుగు ప్యాకెట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిన్నారుల తండ్రి చెన్నయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిన్నారుల మృతి మిస్టరీగా ఉండటంతో చెన్నయ్యను ఆరా తీస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోశ్ పంకజ్ మాట్లాడుతూ.. ఏం జరిగిందన్న విషయం ఇంకా పూర్తిస్థాయిలో తెలియదన్నారు. చిన్నారుల పోస్టుమార్టం రిపోర్టు వస్తేనే ఎలా చనిపోయారన్న విషయం తెలుస్తుందన్నారు.


## భారీ భూకంపం.. వణికిన మయన్మార్

- కుప్పకూలిన భవనాలు.. 163 మంది మృతి
- శిథిలాల కింద చిక్కుకొని వందలాది మందికి గాయాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూ ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత నమోదు
- బ్యాంకాక్ లోనూ కంపించిన భూమి.. 7.3గా తీవ్రత నమోదు
- కుప్పకూలిన బిల్డింగ్స్.. నలుగురు మృతి, పలువురికి గాయాలు
- నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి 90 మంది గల్లంతు
- థాయ్ లాండ్ లో ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రధాని షినవత్ర
- భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- వరుస భూకంప ఘటనలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత ప్రధాని మోదీ
- మయన్మార్, థాయ్ లాండ్ దేశాలకు అండగా ఉంటామని హామీ

**చట్టం, నైపిడా /బ్యాంకాక్:** మయన్మార్, థాయ్ లాండ్ దేశాలను శుక్రవారం వరుస భూకంపాలు వణికించాయి. మయన్మార్ లో 12 నిమిషాల వ్యవధిలో రెండు సార్లు భారీ భూకంపాలు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భవనాలు కుప్పకూలి దాదాపు 163 మంది చనిపోయారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 7.7శాతం తీవ్రత నమోదైంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు థాయ్ లాండ్ రాజధాని బ్యాంకాక్ లో భూకంపం సంభవించింది. బ్యాంకాక్ లో రిక్టర్ స్కేల్ పై 7.3 శాతం తీవ్రత నమోదైంది. థాయ్‌లాండ్‌లో నలుగురు మృతిచెందారు. బ్యాంకాక్ లో నిర్మాణంలో ఉన్న బిడ్జి కూలి 90 మంది గల్లంతయ్యారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లలో వందలాది మంది గాయపడటంతో.. మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. కూలిన ఎత్తయిన భవనాల కింద చిక్కుకొని హాహాకారాలు చేస్తున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.



## కూతుర్ని ప్రేమించాడని గొడ్డలితో నరికి సంపిండు



- పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య
- పుట్టినరోజే హత్యకు గురైన మృతుడు సాయికుమార్

**చట్టం , పెద్దపల్లి:** పెద్దపల్లి ఆంధ్రప్రభ ప్రేమ వ్యవహారం దారుణ హత్యకు కారణమైంది. పెద్దపెల్లి జిల్లాలో పరువు హత్య చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో 17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ దారుణ హత్యకు గురయ్యారు. తన కూతురిని ప్రేమిస్తున్నాడని సాయి కుమార్ ను యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దారుణంగా హతమార్చాడు. ముప్పిరితోటకు చెందిన పూరెల్ల పరశురాములు జ్యోత్స్న దంపతుల కుమారుడు సాయికుమార్ చదువు మానేసి గ్రామంలో ఖాళీగా ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువతీతో ప్రేమలో పడ్డాడు. ఈ విషయం తెలిసిన సదరు యువతీ తండ్రి సాయి కుమార్ ను హతమార్చేందుకు పన్నాగం పన్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా గ్రామ శివారులో మిత్రులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండగా అక్కడికి చేరుకున్న యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దారుణంగా దాడి చేశాడు. దీంతో యువకుడు సాయికుమార్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసిపి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఆస్పత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకుంటామని తెలిపారు. మృతుడు సాయికుమార్ పుట్టినరోజే హత్యకు గురి కావడం గ్రామంలో కలకలం రేపింది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కష్టపడే నాయకుడికి అరుదైన గౌరవం

**ఆర్టీఏ మెంబర్ గా సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్య వర్మ**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా ఆర్టీఏ ( రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ) మెంబర్ గా సిద్దిపేటకు చెందిన సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ ని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియమించి నియమకా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కష్ట సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి తగిన ప్రాముఖ్యత ఉంటుందనీ దానికీ సూర్య వర్మ ఉదాహరణ అని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో నామినేట్ పదవులలో బీసీలకు అవకాశాన్ని కల్పిస్తూ నియోజకవర్గంలోని మొదటిగా డాక్టర్ సూర్య వర్మను నియమిస్తూ శుక్రవారం రోజున నియామక పత్రం అందజేసి శుక్రవారం రోజున నుండి పూర్తి స్థాయిలో ఈ నియమకాన్ని అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ సూర్య వర్మ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తలను గుర్తించి వారికి సరైన సముచిత స్థానం కల్పిస్తున్నందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# నీల గ్రామపంచాయతీ పన్నువసూలు 90 శాతం పూర్తి



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీలా గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి పన్ను, వ్యాపారుల లైసెన్స్ పన్ను స్పెషల్ బృందంతో 92% శాతం పన్ను వాసులు చేయడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు తెలిపారు. ఇంటి పన్ను వ్యాపారుల లైసెల పన్ను వసూళ్ల కార్యక్రమంలో గ్రామ ప్రజలు సహకరించారని తెలిపారు. నీలా పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్ను, వ్యాపారస్తుల లైసెన్స్ పన్ను దాదాపు చివరి దశకు చేరిందని తెలిపారు. గ్రామంలో వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలన



**చట్టం నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల కేంద్రం బంజపల్లీ గ్రామ పంచాయితీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఏపిడి హమాన్ రావు పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపడుతుండటంతో అభినందించారు. ప్రభుత్వ పాఠశాల నుండి ఈద్గా వరకు పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎంపిడిఓ గంగాధర్,ఎపిఓ శివకుమార్,టి ఏ ప్రభాకర్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ధర్నాలో యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యా ప్రైవేటికరణకు వ్యతిరేకంగా అలాగే యుజిసి గైడ్లైన్స్ ను వ్యతిరేకిస్తూ జరిగిన ధర్నా కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వ విద్యకు సమానంగా ప్రైవేటు విద్యకు ప్రాధాన్యమిస్తే దేశంలో ప్రభుత్వ విద్యకు తీవ్ర నష్టం జరుగుతుంది అలాగే ప్రభుత్వ విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత, ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టడం కూడా ప్రభుత్వాల బాధ్యత ఇది గుర్తు పెట్టుకొని విధానాలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలాగే విద్యపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఉమ్మడి హక్కుగా ఉన్న దాన్ని కేవలం మా హక్కు అనే విధంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుంది దీని వల్ల రాష్ట్రాలకు ఉన్న స్వేచ్ఛకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే యూనివర్సిటీలలో కూడా వైస్ ఛాన్స్‌లర్ నియామకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిఫారసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, జిల్లా నాయకులు వికాస్, ప్రవీణ్, కరుణాకర్, జగన్, కేంద్ర రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ చెక్ పోస్ట్ ప్రారంభం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో వ్యవసాయ చెక్ పోస్ట్ ను ఉమ్మడి వర్ని మండలాల వ్యవసాయ కమిటీ చైర్మన్ కుల్కర్ని సురేష్ బాబా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోత్మీర్‌కార్ లక్ష్మణ్, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు పిట్ల శ్రీరాములు, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు తోటరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వంగ సాయ గౌడ్, లావణ్య శంకర్, కాంగ్రెస్ నాయకులు శివకుమార్, వీరాపురం గంగాధర్, సీఈవో లాభన్, సిబ్బంది, లింగం, సురేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ, డిఎల్పిఓ ఆకస్మిక తనిఖీ



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రం కు డిపిఓ, శ్రీనివాసరావు,బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజు మోస్రా గ్రామ పంచాయతీకి ఆకస్మికంగా పర్యటన చేసి గ్రామంలోని గతంలో సర్వే ద్వారా ఎల్ఆర్ఎస్ బిల్లులు కట్టిన ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోస్రా బస్టాండు నుండి కొంచెం దూరం వరకు చెత్త కనబడినట్లు డిపిఓ గ్రామపంచాయతీ సెక్రటరీకి తెలియజేయగా సెక్రటరీ వెంటనే చెత్తను తొలగిస్తానని వివరణ ఇచ్చారు. గ్రామంలో శానిటేషన్ మంచిగా మెయింటెన్ చేయాలన్నారు. వేసవి కాలం ఉన్నందున గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత మీది అని తెలియజేశారు. మోస్రా ఎస్సీ కాలనీలో గల నర్సరీని డిపిఓ పరిశీలించి ప్రతిరోజు ప్రతి చెట్టుకు నీరు పట్టించి కాపాడాలన్నారు. పోచమ్మ దేవాలయం నుండి కొత్తగా వేస్తున్న సిసి రోడ్డును డిపిఓ శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావుతో పాటు, బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజు, మోస్రా ఎంపీడీవో కే. శ్రీనివాస్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి హంగీర్గా శ్రవణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రీతం కుమార్, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం : కలెక్టర్ ప్రతీక్ జైన్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత తలుచుకుంటే ఎంతటి కష్టమైన పని అయినప్పటికీ ఛేదించగలుగుతారన్నారు. యువత గొప్ప లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. నచ్చిన రంగాల్లో యువత ప్రత్యేక సాధనతో పాల్గొని దేశ, విదేశాల్లో తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఇతర వైవిధ్య రంగాల్లో రాణించేలా కృషి, పట్టుదలతో గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను కనబరచుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకువస్తూ ప్రోత్సహిస్తుందని వాటిని అందిపుచ్చుకొని తమ జీవితాల్లో అనుకున్న గమ్యాలకు చేరే విధంగా పాటుపడాలని యువతకు సూచించారు. ఎందరో మహనీయులు దేశ ఐక్యత కోసం కృషి చేసిన వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, వ్యాపార రంగాల్లో సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చెడు వ్యసనాలకు గురికాకుండా, సమాజంలో మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా యువత వృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాటలు, జానపద, పల్లె నృత్య, సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, కవిత్వ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఐసయ్య, డివైఎస్ఓ హనుమంతరావు, డిఎం అండ్ హెచ్ఓ వెంకటరవణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్, రామ సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెక్సస్ టెక్నోస్కూల్ రెండవ వార్షికోత్సవం

**మంత్రముగ్ధులను చేసిన చిన్నారులవేషధారణ**



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల కేంద్రంలోని నెక్సస్ టెక్నో పాఠశాల రెండవ వార్షికోత్సవాన్ని స్కూల్ ఆవరణంలో చదువుల తల్లి సరస్వతి మాత ప్రతిమాను పూజించి దీపారాధనతో చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ ప్రస్తుతం జీవిస్తున్న ఈ ప్రపంచంలో అన్నిటికీ మూలం మూలాధారం, చదువే అని అన్నారు. చదువుకునే పిల్లలు నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యను అభ్యసించే విద్యార్థుల పట్ల తల్లి దండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ, సర్వసభ్య సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రథమంగా తల్లి దైవంగా, ద్వితీయంగా తండ్రి దైవంగా,తృతీయంగా విద్యాబుద్ధులను బోధించే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే దైవమని అన్నారు. పాఠశాలలో బోధించిన బోధనలను శ్రద్ధ బుద్ధులతో అభ్యసించినట్లయితే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. చదువుతోనే సర్వసభ్య సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు, ఉన్నతమైన పదవులను, ఉన్నతమైన ఉద్యోగాలను, పొంది ఉన్నతంగా బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వీక్షించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనలతో, వేషధారణతో మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది... షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది... 180 కోట్ల బకాయిలు కూడా చెల్లించడం జరిగింది... దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ షుగర్ ఫ్యాక్టరీ కోసం అసెంబ్లీలో ప్రస్థావించడం విడ్డూరంగా ఉంది. కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్ అన్నారు గురువారం కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం షుగర్ ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రస్థావించడం విడ్డూరంగా ఉందన్నారు గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్నముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 100 రోజుల్లోనే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారమబింప జెస్తానని లేకుంటే ఆగేటుకే ఉరి వేసుకుంటానని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు కేవలం కల్వకుంట్ల కుటుంబం రాజకీయ లబ్ధికోసమే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తావన తీసుకొస్తున్నారే తప్ప వారు చేసింది ఏమి లేదన్నారు ఇప్పటికైనా రైతులను ప్రజలను పక్కదోవ పట్టించడం మానుకోవాలన్నారు అంతేకాని లేనిపోని అపోహలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్ హితవు పలికారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థులు OBMMS పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అర్హతలు:వ్యవసాయ పథకాలకు 2155 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు.రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు. దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధికలో నైపుణ్యం ఉన్నవారు OBMMS పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు. ఒక కుటుంబానికి/ రేషన్ కార్డు కి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు. ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎం డబ్ల్యుఓ హన్మంతరావు తెలిపారు.

# పేకాట స్థావారంపై సిసిఎస్ పోలీసుల దాడులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న అరుగురిని అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి రూపాయలు 22920, ఆరు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పట్టణ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ, అసాంగిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# వక్ఫ్ బోర్డు బిల్ కు వ్యతిరేకంగా నల్ల పట్టిలు కట్టుకొని నిరసన తెలిపిన మైనార్టీ నాయకులు



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని జామా మజీద్ లో జుమ్మా నమాజ్ అనంతరం మైనార్టీ నాయకులు మైనార్టీ సోదరులు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు ఆదేశం అనుసరంగా మండల కేంద్రంలో వర్ని జామే మజీద్ వద్ద సర్కార్ ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకంగా ముస్లిం మైనారిటీ సోదరులు నల్ల పట్టిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు మౌలానా ముజాహిద్ సాబ్, ఉమ్మడి మండలాల మైనార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్ సాబ్, అబ్దుల్ గఫార్, అబ్దుల్ సత్తార్, షేక్ ఫాయిమ్, సమీర్, నసీర్, పెర్కిట్ అహ్మద్ షరీఫ్ ఖాసిం, యువకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు చోటు కల్పించాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్**



చట్టం ఎల్లారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి గెలుపొందిన మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మంత్రిగా అవుతారని కాంగ్రెస్ నాయకుడు వెల్లుట్ల సంతోష్ కుమార్ అతని అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మదన్ మోహన్ రావుకు జిల్లాలో మంత్రి పదవి దక్కాలని, కాంగ్రెస్ పార్టీ కొరకు ఎంతో కష్టపడ్డా మదన్ మోహన్ రావు కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని, కామారెడ్డి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ కి మంత్రిగా నియమించాలని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్య కర్తలు, అధిష్టానాన్ని కోరుతున్నారని తెలిపారు. పాత తాలూకా అయిన ఎల్లారెడ్డి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా గెలిచినప్పటికీ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లలేకపోయారు, ఉమ్మడి జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా ముద్ర వేసుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు చోటు ఇవ్వాలని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి గెలిచిన ఎమ్మెల్యేలు ఎంతోమంది ఎన్నికయ్యారు. మొదటి ఎమ్మెల్యే టివిన్ సదాలక్ష్మి (కాంగ్రెస్) 1967 జెట్టి ఈశ్వరి బాయి 1972 మళ్లీ జెట్టి ఈశ్వరీబాయి 1978 జనరల్ నియోజకవర్గంగా మారింది. 1983 నుండి టీ. బాల గౌడ్, అనంతరం 1989, 1994, 1999 నేరెళ్ల ఆంజనేయులు 2004, 2009, (2010 జనార్ధన్ గౌడ్ 8 నెలలు 2014, రవీందర్ రెడ్డి ఏనుగు .2018, జాజాల సురేందర్ 2023 కే మదన్ మోహన్ రావు (కాంగ్రెస్) 14 పర్యాయాలు ఏ ఎన్నికలు జరిగిన ఒక్కసారి నేరెళ్ల ఆంజనేయులకు 9 నెలలు మంత్రి పదవి లభించిన గానీ అభివృద్ధిని మర్చిపోయారు. తమ స్వలాభం గురించి మాత్రమే ఆలోచించే ఎమ్మెల్యేలు ఉండడం వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కాలేకపోయింది, సరైన నాయకుడు లేక అభివృద్ధిలో వెనుకబడిందని, నియోజకవర్గాలైన బాన్సువాడ, కామారెడ్డి అభివృద్ధి పథంలో ముందున్నాయని వాటి సరసన చేరాలంటే ఖచ్చితంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు మంత్రి పదవి కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. వెనకబడ్డ ప్రాంత మైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే వెనకబడ్డ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఇది కాంగ్రెస్ పెద్దలు గ్రహించాలని కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష కుమార కోరారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి:** అనారోగ్యంతో హఠాత్ మరణం చెందిన మాలోత్ దాముల కుటుంబాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పరామర్శించారు. ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి తండాకు చెందిన మాలోత్ దాముల అనారోగ్యంతో హఠాత్ మరణం చెందిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తిమ్మారెడ్డి తండా కి చేరుకొని మాలోత్ దాముల పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. మాలోత్ దాముల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం ఎల్లారెడ్డి శాసన సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయనతోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, సొసైటీ మాజీ చైర్మన్ బొండ్ల సాయిలు, మాజీ సర్పంచ్ సంతోష్, క్రిష్ణారెడ్డి, కిషన్, రాముల నాయక్, నర్సింలు రాజు, కిషన్ నాయక్, రవీందర్, ముంజ నాయక్ దారావత్ మోహన్ నాయక్, కోల రవి తదితరులున్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
29.03.2025
3


# ఎన్నికల నిర్వహణకు సలహా సూచనలు అందించండి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణకు సలహాలు సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ తీరుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచుతామని కలెక్టర్ తెలిపారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సహాయ సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులుగాద్యావల్ల ప్రభాకర్



**చట్టం ఎల్లారెడ్డి:** మానవ హక్కుల సహాయ సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులుగా ద్యావల్ల ప్రభాకర్ నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంఘం చైర్మన్ అబ్దుల్ సలీం చేతుల మీదగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ద్యావల్ల ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు 100 శాతం తప్పకుండా న్యాయం చేస్తానని, శాంతి మరియు మానవ హక్కుల ప్రయోజనాలకు ప్రతి నిద్యం వహించడంతో పాటు సామాజిక, సాంకేతిక క్రమాన్ని ప్రోత్సహించడం చిత్తశుద్ధితో, మానవవాదం యొక్క అన్ని లక్షణాలు మరియు సమాజాన్ని ప్రేమతో మరియు శాంతి ప్రచారం ద్వారా మానవతా దృక్పథంతో, అంతఃకరణ శుద్ధితో సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జాడీమల్కాపూర్ లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** జహీరాబాద్ నియోజకవర్గ మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముంకుద్ రెడ్డి, శుక్రవారం పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామంలో పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు క్రిష్ణమయ్య, శివారెడ్డి ,శరనప్ప, బస్వరాజ్, శేఖర్ గౌడ్, మల్లేశం, వెంకట్, అదేవిధంగా మండల యువజన ఉపాధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

- బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం (వీడీఏ) ఏప్రిల్ నేలనుండి అమలు చేయాలని ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని ఆరు లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. వినిమయ ధరల పెరుగుదల సూచిక ప్రకారం 14 పాయింట్లు పెరిగింది ఒక పాయింటుకు పది పైసలు చొప్పున 10.40 పైసలు పెరుగుతుందని అన్నారు దీని ప్రకారం వేయి బీడీలు చుట్టినందుకు మొత్తం 261.97 పైసలు ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని బీడీ యాజమాన్యం కు నోటీసులిచ్చినట్టు తెలిపారు. అలాగే నెలసరి ఉద్యోగులకు టెకర్స్ కు ప్యాకర్స్ కు పెరిగిన కరువు భత్యం చెల్లించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, ఎండి ముక్రం , కుక్కుల శాంత, చెన్న విశ్వనాథం, ఎన్నం రాధ, మునుగురి హనుమంతు, వెన్న మహేష్, అందె వంశీకృష్ణ, రాడాం అశోక్, భాగ్య, గంగు, పద్మ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో అక్రమంగా వడ్డీ వ్యాపారం

- వడ్డీ వ్యాపారస్తులకు చెక్ పెట్టిన ఎస్సై
- పలు ఇండ్లలో సోదాలు చేసి కేసులు నమోదు



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో తిప్పారం గ్రామం నందు వడ్డీ వ్యాపారం చేసే వారి ఇండ్లలో సోదాలు చేసిన గాంధారి ఎస్సై బి ఆంజనేయులు. ఎలాంటి లైసెన్సులు లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారం చేసే పలు ఇండ్లలో సోదాలు చేసి ప్రాంసరీ నోట్లు స్వాధీనం పరచుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. గాంధారి మండలం తిప్పారం గ్రామంలో అధిక వడ్డీలకు అప్పు ఇస్తున్నారని వీరు వల్ల అదే గ్రామానికి చెందిన అప్పులు వాటిపైన అధిక వడ్డీ కట్టలేక భూములు రాసిచ్చినట్టు నమ్మదగిన సమాచారం మేరకు ఇండ్లను సోదా చేయగా దొరకగా వాటిని స్వాధీనం పరుచుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని గాంధారి ఎస్సై తెలిపారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికతోనే దేశాభివృద్ధి సాధ్యం

- బిజెపి మండల అధ్యక్షుడు పెద్దెడ్ల నర్సింలు




**చట్టం ఎల్లారెడ్డి:** ఒకే దేశం ఒకే ఎన్నికతోనే దేశాభివృద్ధి సాధ్యం అని ఎల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు పెద్దెడ్ల నర్సింలు అన్నారు. ఆయన శుక్రవారం ఏక కాలిక ఎన్నికల సంస్కారణల కార్యశాల నిర్వహణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భారతదేశం లో ఒకే దేశం, ఒకే ఎన్నిక, బిజెపి ద్రుష్టి కోణం లో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగిందని చాలా సంవత్సరాల నుండి చుస్తే దేశంలో ఎన్నికల సమయంలో ప్రభుత్వం అధికారం లోకి రావాలని లక్షల కోట్లు ఖర్చు పెట్టి విచ్చలవిడిగా హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే అమలు సాధ్యం కాకా ప్రజల ను మభ్యపెట్టి చేతులు దులుపుకుంటున్న రాజకీయ పార్టీలు, గత కొన్ని సంవత్సరాల నుండి చూస్తే ప్రతీ 5 సంవత్సరాలు నిరంతరం ఎన్నికలే జరుగుతున్నాయి కానీ అభివృద్ధి సాధ్యం కావడం లేదనీ, అందుకనే ఒక సారి ఎన్నిక జరిగాక వచ్చే 5 సంవత్సరాలు అభివృద్ధి మీద నాయకులు మరియూ ప్రభుత్వం చొరవ తీసుకునేలా ఉండాలని అభిప్రాయ సేకరణ తీసుకొని అమలు చెయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మండల బిజెపి అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, బత్తిని దేవందర్, మాజీ ఎంపీపీ గంగాధర్, వెంకట్ రెడ్డి, కాశినాథ్, పోతుగంటి సాయిలు, అశోక్, రవి, వడ్ల సాయిలు, బాలు, మహేందర్,పందరి అశోక్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- మైనర్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరం
- ఎస్సై బొజ్జ మహేష్



**చట్టం ఎల్లారెడ్డి:** విద్యార్థులు వేసవి సెలవులలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,మైనర్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరం అని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల విద్యాలయము నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ మాట్లాడుతూ.. వేసవి సెలవులలో విద్యార్థినిలు ఇంటికి వెళ్ళినప్పుడు అపరిచిత వ్యక్తులతో (అసభ్య ప్రవర్తన) విషయంలో జాగ్రత్తగా ఉండవలెనని, విద్యార్థులు చెరువులకు ఈతకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోరాదని సూచించారు. వేసవి సెలవుల్లో జరిగే దొంగతనాలను నివారించాలని, అత్యవసర సమయంలో 100 నెంబర్ కి కాల్ చేయడం మరిచిపోవద్దని, సోషల్ మీడియా నందు జాగ్రత్తగా ఉండాలని విద్యార్థినిలకు తెలియజేశారు. మహిళల కోసం ఎల్లవేళలా షీ టీం మీకు అందుబాటులో ఉంటుందని అవగాహన కల్పించారు. షీటీం నెం. 8712686094, అలాగే సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మరియు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, మాదకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్, కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల మరియు షీ టీం మల్లారెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు..సకాలంలో కొనుగోళ్ళు పూర్తి చేస్తాం

- అచ్చంపేట్ సహకార సంఘం అధ్యక్షులు కయ్యం నర్సింహా రెడ్డి
- రైతుల బకాయిలు వన్ టైం సెటిల్మెంట్ జూన్ వరకు పోడిగించాలి..రైతుల డిమాండ్




**(చట్టం నిజాంసాగర్):** రైతులు పండించిన వరి పంటలను సకాలంలో కొలుగోలు పూర్తి చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని అచ్చంపేట్ సహకార సంఘం అధ్యక్షులు కయ్యం నర్సింహ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ సహకార సంఘం మహాజన సభ సమావేశం రైతు వేదికలో అధ్యక్షులు కయ్యం నర్సింహా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈఓ సంగమేశ్వర్ గౌడ్ గత ఆరు మాసాల జమా, ఖర్చుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ కయ్యం నర్సింహ రెడ్డి మాట్లాడుతూ.. రబీ సీజన్ వరి కొనుగోళ్ళ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేశామని రైతులు అధైర్య పడొద్దని కోరారు. కొనుగోళ్ళ సకాలంలో పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని సూచించారు. గత ఖరీప్,రబి సీజన్ లో 4 లక్షల 33 వేల 671 బస్తాలు 2984 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. దీనికి గాను రూ. 40 కోట్ల 24 లక్షల 46 వేల 688 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. గత సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు లో రాష్ట్ర ప్రభుత్వం నుండి కమిషన్ డబ్బులు రూ. 55,50,988 రూపాయలు రావాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా స్వల్ప కాలిక రుణమాఫీ 392 మంది రైతులకు గాను రూ. 1,67,37,492 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. నిజాంసాగర్, మాగి 2,సుల్తాన్ నగర్,మర్పల్లి గ్రామాల కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐకెపి సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధర ఏ 1 గ్రేడ్ రూ.2,320 రూపాయలు,కామన్ రకానికి రూ.2300 మరియు సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**వన్ టైం సెటిల్మెంట్ జూన్ వరకు పోడిగించాలి.. రైతుల డిమాండ్**

సహకార సంఘం రైతుల బకాయిలను 40 శాతం రాయితీపై కట్టుకునే సౌకర్యం మార్చి 30 వరకు కల్పించడం పై రైతులు ఆందోళన చేపట్టారు. మార్చి మాసం చివరి వరకు రైతుకు పంట చేతికి రాని పక్షంలో రైతులు లబ్దిపొందేదుకు అవకాశం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ఎన్డిసీసి బ్యాంకు అధికారులు రైతులను దృష్టిలో పెట్టుకుని రాయితి పై రైతు బాకాయిలను కట్టుకునేందుకు జూన్ 30వ తేది వరకు పొడిగించాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులకు పంటలు చేతికి రాని పక్షంలో జూన్ మాసం వరకు జొన్న పంటలు,మక్క,వరి పంటలు కొనుగోలు పూర్తి చేసుకునే అవకాశం ఉండటంతో రైతులకు బాకాయిలను జూన్ వరకు పొడిగించాలని ఎన్డిసీసి బ్యాంకు అధికారులను వేడుకున్నారు. లేని పక్షంలో రైతులు నష్టపోతామని ఆందోళన చెందారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కయ్యం నర్సింహ రెడ్డి,వైస్ చైర్మన్ శ్రీనివాస్,సిఈఓ సంగమేశ్వర్ గౌడ్,డైరెక్టర్లు,సంకు లక్ష్మయ్య,రామకృష్ణ,గజ్జల రాములు, చాకలి రమేష్, ప్రవీణ్, సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలను దొంగలించిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** జల్సాలకు అలవాటు పడి, డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూగజీవాలను దొంగిలించి, విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో శుక్రవారం చేసుకుంది. దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 25వ తేదీన రాజక్క పేటలో నర్సింలు కు చెందిన ఒక ఎద్దు, 19వ తేదీన అప్పనపల్లిలో భాస్కర్ కు చెందిన ఒక ఆవు కనబడడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. వెంటనే ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ ప్రాంతాల్లో పలు నిఘా నేత్రాలను పరిశీలించగా, దుబ్బాక పట్టణానికి చెందిన పెంటం శ్రావణ్, ఎడ్ల మహేష్ అనే ఇద్దరు యువకులు జల్సాలు అలవాటు పడి, వ్యవసాయ పొలాల్లో కట్టి ఉంచిన ఆవును, ఎద్దును రాత్రిపూట వారి టాటా ఏసీ వాహనంలో దొంగతనంగా ఎక్కించి, చేల్లాపూర్ శివారులో ఒకచోట కట్టేసేవారు. వీరిద్దరికీ చల్లాపూర్ వార్డుకు చెందిన నవీన్ అనే మరొక యువకుడు సహాయం చేసేవాడు. వీరు ఎత్తుకెళ్లిన మూగజీవాలను వివిధ అంగళ్లలో తెలిసినవారికి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు గుర్తించి, ముగ్గురు యువకులను అరెస్టు చేశారు. అనంతరం ఆవు, ఎద్దుతో పాటు టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సమావేశంలో దుబ్బాక ఎసై గంగరాజు, PC రాంజీ, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సొసైటీ పరిధిలోనే కొనసాగించాలి

- సొసైటీ చైర్మన్ కి వినతిపత్రం అందజేసిన రైతులు



**చట్టం ఎల్లారెడ్డి :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రాథమిక సహకార సంఘం (సొసైటీ) పరిధిలోనే ఉంచాలని సబ్దల్ పూర్ గ్రామ కొనుగోలు సెంటర్ పరిధిలో ఉన్న రైతులు అన్నారు. ఈ సందర్భంగా రైతులు సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు కు వినతి పత్రం అందజేశారు. అలాగే మా ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఐకెపి పరిధిలోకి తీసుకురావద్దని, ఐకెపి పరిధిలో మాకు ధాన్యం విక్రయించడం ఇష్టం లేదని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు లక్ష్మణ్ నాయక్, మర్రి ప్రకాష్, బాలరాజు, నారాయణ, సుందర్, రైతులు అశోక్, సాయిలు, సుధాకర్, ఇసాక్, రత్నం, పోచయ్య,గంగయ్య మరియు సాయిలు తదితరులు ఉన్నారు.

## ఉపకార వేతన దరఖాస్తు గడువు పొడిగింపు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం ద్వారా అర్హులైన ఎస్సి, ఎస్ టి, బి.సి, మరియు మైనారిటీ విద్యార్థిని విద్యార్థుల భోదన రుసుము మరియు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు గడువును మార్చ్ 31 నుండి మే 31 వరకు పొడగించడం జరిగిందని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 202425 సంవత్సరంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ లో 2447 విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా కేవలం 1654 మంది విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంక 823 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నది మరియు వివిధ రకాల వృతిపరమైన కోర్సుల ప్రవేశములు ఇంకను జరుగుతున్నవి. అలాగే ప్రవేశము పొందిన విద్యార్థుల యొక్క వివరములు కూడ సంబంధిత యునివర్సిటీల వారు సమర్పించవలసియున్నది. కావున ఇప్పటి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోని వారిని కళాశాల యాజమాన్యాలు www.epass.cgg.gov.in నందు మే 31 వరకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.


## పంట అధిక దిగుబడికి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

- తాండూర్ సహకార సంఘం చైర్మన్ ఆకిడి గంగారెడ్డి



**చట్టం ఎల్లారెడ్డి:** వరి కోత సమయంలో రైతులు వరి గింజ పూర్తిగా తయారు అయిన తరువాత మాత్రమే పంట కోతలు కోయాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాండూర్ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి అన్నారు. నాగిరెడ్డి పేట్ మండలంలో గల తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి రైతులు వరి కోత సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్లో సీరియల్ కోసం పూర్తి గా వరి గింజ తయారు కాని పంటను కోసి రైతులు నష్టపోకూడదని వరి కోత సమయంలో వరి కోత మిషన్ ఫ్యాన్ 18 20 RPM పెట్టి కోత కోయించాలి తద్వారా వడ్లల్లో ఉన్న తాలు, పొల్లు అనేది గాలికి కొట్టుకపోవడం వలన వడ్ల నాణ్యత పెరుగుతుందన్నారు. కోతల సమయంలో వడ్లలో ఏ విధమైన చెత్తాచెదారం మట్టి గడ్డలు రాకుండా రైతులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. రైతులు పంట కోసిన తర్వాత వడ్లను కుప్పగా మూడు, నాలుగు రోజులు ఉంచకుండా కుప్పపోసిన రోజు గాని ఆ మరుసటి రోజు గానీ వెంటనే వడ్లను ఎండ పోయాలనీ లేనిచో వడ్లు వేడెక్కి గింజ రంగు మారే అవకాశం ఉంటదన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఫిజికల్ సైన్స్ పరీక్ష



**చట్టం ఎల్లారెడ్డి:** 10వ తరగతి ఫిజికల్ సైన్స్ పేపర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. వంద శాతం విద్యార్థులు పరిక్షలకు హాజరైనట్లు విద్యాశాఖ అధికారి వెంకటేశం తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్లో 216 మంది బాలికలు, ఉన్నత పాఠశాలలో 238 మంది, మోడల్ స్కూల్లో 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను, స్థానిక రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేపట్టారు. ఎటువంటి మాస్కోపింగ్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ మండల విద్యాధికారి వెంకటేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, పోలీస్ సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ లో యూసఫ్ ఉన్నారు.

## బచ్పన్ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణంలో బచ్పన్ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ నేదురి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉగాది పండుగ హిందూ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరం అని ఈ సమయంలో ప్రకృతిలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి అని ఈ ఉగాది పండుగను షడ్ రుచుల కలయికతో ఉగాది పచ్చడిని చేసుకుంటారని తీపి సంతోషాన్ని పులుపు ఆశ్చర్యకరమైన సంఘటనలు కారం ఉద్వేగాలను వగరు ఆత్మవిశ్వాసాన్ని చేదు కష్టాలను తపనలను సూచిస్తుందని అందరికీ ముందస్తుగా విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్పన్ స్కూల్ మేనేజ్మెంట్ అండ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఆలయంలో హనుమాన్ భక్తుల మహా పూజ



**చట్టం ధర్పల్లి.;** ధర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ శివారు ప్రాంతంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ఆంజనేయ మాల ధారణ భక్తులు మహా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు యజ్ఞము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలి

- శీతల్కర్ అరవింద్ యువతకు పిలుపు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని చాత్రా యివా సంఘర్ష సమితి (సి వై ఎస్ ఎస్) నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ యువతకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో రక్తదానం చేశారు. తొమ్మిదవ సారి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేయాలనేది నా ఆలోచన అని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ ఎవరికైనా అత్యవసరముంటే వెళ్లడం రక్తం దానం చేయడం వంటివి సేవా గుణంతో ముందుకు సాగాలనదే నా ఆలోచన అని అన్నారు. రక్తం దానంతో ఏదో అవుతుంది అనే అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. రక్తం దానం చేయడం అంటే మరొక వ్యక్తికి ప్రాణాపాయం స్థితి నుండి బయటకి తీసుకొని వచ్చినట్టే అని అన్నారు. ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే యువకులు ముందుకు వచ్చి రక్తం ఇవ్వాలని శీతల్కర్ అరవింద్ పిలుపునిచ్చారు.

## మూడు గ్రామాల్లో ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**చట్టం ధర్పల్లి. ;** ధర్పల్లి మండల కేంద్రం తో పాటు ఇంద్రానగర్ తాండ మోజిన్ షాప్ తండాలో జరుగుతున్న ఈజిఎస్ పనులను ఎంపీడీవో శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కందకాలు తవ్వడం పూడిక తీత పనులు కొనసాగుతున్నాయని ఉపాధి హామీ సిబ్బంది ఎంపీడీవో తెలిపారు. ఎండలు మండిపోతున్న తరుణంలో కూలీలకు అటవీ ప్రాంతంలో త్రాగునీటిని టెంటు ద్వారా నీడను కల్పించాలని ఆయన సూచించారు.

## బాసర ఆలయానికి భారి ఆదాయం



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ హుండీలను లెక్కింపగా నగదు 53,36,176 భక్తులు తమ కనుక రూపంలో బంగారం వెండి ద్వారా ఆదయం సమకూరింది అమ్మవారి హండి లెక్కింపులో బాసర ఆలయా కార్యనిర్వహణాధికారి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిర్మల్ జిల్లా వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్ బాసర ఎస్సై గణేష్ నేత్రుత్వంలో సీసీ కెమెరాలు మధ్య భారీ బందోబస్తు నిర్వహించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూశారు. Lనగదు యాభైమూడు లక్షల ముప్పై ఆరు వేల ఒక వంద డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే (53,36,176/), మిశ్రమ బంగారం 73 గ్రాములు మిశ్రమ వెండి 02 కిలోల॥100 గ్రాములు విదేశీ కరెన్సీ 21nos నోట్లు వచ్చినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి ఏఈఓ సుదర్శన్ గౌడ్ దేవస్థాన వైది పరిపాలనా సిబ్బంది, తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హోం గార్డ్స్వా గ్దేవి సొసైటి సభ్యులు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి రాజన్న సిరిసిల్ల,కామారెడ్డి నిర్మల్ నిజామాబాద్ జిల్లా వార్లతో పాటు నృసింహ సేవాసమితి సికింద్రాబాద్ వారు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**చట్టం ధర్పల్లి. ;** ధర్పల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో శుక్రవారం గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించే చలివేంద్రాన్ని గ్రామ ప్రత్యేకాధికారి బాలకృష్ణ ,కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. గ్రామపంచాయతీ వారు ప్రయాణికుల కోసం చల్లటి త్రాగునీరును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్అసిస్టెంట్ ,ఎల్ఐసి శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది సామేందర్ రాజేందర్ గంగాధర్ గౌడ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు


## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



**చట్టం నిజాంసాగర్ :** మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజాంసాగర్ మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శివ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన గూల బాల కిష్టయ్య(30) గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసై అనారోగ్యానికి గుర్రై వడ్డేపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి బార్య అనిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## తాళం వేసిన ఇండ్లు టార్గెట్...

▶ **తొమ్మిదిళ్లలో చోరీ.. భారీగా సొత్తు అపహరణ**




**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** ఒకే రోజు తొమ్మిదిళ్లల్లో దొంగతనాలు జరిగిన ఘటన భిక్కనూరు మండలంలో కలకలం రేపింది. బస్వాపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు తాళం వేసిన ఇళ్లలో చొరబడి రూ. 15లక్షలకుపైగా సొత్తు ఎత్తుకెళ్లారు. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొంతమంది ఇళ్లకు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత పక్కా ప్లాన్ ప్రకారం గునపాలు, రాడ్లతో తాళాలు బద్దలు కొట్టి ఒకదాని తర్వాత మరొకటి చొప్పున మొత్తం తొమ్మిదిళ్లలో చోరీలకు పాల్పడ్డారు.

## అష్టాలో శాస్త్రీయ నృత్య పోటీలు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా అష్టా గ్రామంలో శ్రీ రామనవమి శుభ సందర్భంగా ఉమ్మడి జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నృత్య కళాకారులు తమ ప్రదర్శన ప్రదర్శించుటకు గ్రామ రామాలయం కమిటీ తరపున శాస్త్రీయ నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలు తెలిపారు. వచ్చే నెల నాలుగవ తేదీ నుండి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆసక్తి గల కళాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఆసక్తి కలవారు పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వచ్చే నెల 4వ తేదీ నుండి శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఉండగా సాయంత్రం ఐదు గంటల నుండి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు అనగా క్లాసికల్ నృత్యం జానపద నృత్యాలు సెమీ క్లాసికల్ వెస్ట్రన్ జానపద నృత్యాలు కు పోటీలు ఉంటాయని పోటీలో పాల్గొనేవారు శ్రీ రామాలయ కమిటీ తుది నిర్ణయం మేరకు ఎవరి పాటకు వారి ఉండి నాలుగు నిమిషాల సమయంలో పూర్తి చేసి సమన్వయంతో సమయపాలన పాటించాలని నృత్య పోటీలో పాల్గొనేవారు సాంప్రదాయ దుస్తులను ధరించి ఎటువంటి ప్రమాదకర విన్యాసాలు చేయకుండా అందరికీ ఆకట్టుకునేలా నా నీరుని తల తుది నిర్ణయం ప్రకారం ప్రదర్శనకు కావాల్సిన ఎవరి దుస్తువులు వారు తీసుకొని రావాలని వచ్చినటువంటి నృత్య కళాకారులకు భోజన సౌకర్యం ఉంటుందని 500 250 రూపాయలు ఉమెన్స్ ఉత్తమ ప్రదర్శనలు ఘనపరిచిన వారికి ప్రశంస పత్రంతో పాటు మేము ఉంటూ వారితోషకం ఉంటాయని నేటి నుండి వచ్చే నెల నాలుగో తేదీ వరకు ప్రదర్శన ఇచ్చేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని రామాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సంతోష్ కుమార్, నిరోహకులు రావుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి సకాలంలో రక్తం అందజేత..



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి అశోక్ (30) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండడం తో ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సుభాష్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తరపున అభినందనలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం




**చట్టం ఇందల్వాయి :**ఇందల్వాయి మండల కేంద్రంలోని బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంజారా సోదరుల ఆత్మ గౌరవ భాష అయినా భోగి బంజారా భాషను తెలంగాణ రెండవ ప్రాంతీయ భాషగా గుర్తించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేయగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోపాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అధ్యక్షతన మేరకు, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పోగు బంజారా భాషను గుర్తించి రెండో భాషగా అధికార భాషగా గుర్తించాలని తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు తుకారం నాయక్, ఆల్ ఇండియా బంజారా సంఘం వర్క్ ప్రెసిడెంట్ భానోత్ రాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో గల చాయ్ దునియా కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుదర్శన్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సదర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజునాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనుల సంక్షేమం ఆధారపడిందన్నారు. అప్పుడు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉండగా గిరిజనుల కోసం పోడుగుల పట్టాలు. అసైన్డ్ భూముల పట్టాలు నివాస గృహాల కోసం అసైన్డ్ భూములలో నివాసపత్రులకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. బంజారా గిరిజన సోదరుల సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెంది తెలంగాణలోని ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు తుకారం నాయక్. బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మోతిలాల్ నాయక్. బంజారా సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి మోజీరామ్ నాయక్. బిల్యా నాయక్. గంగారాం నాయక్. టి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్సింగ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## సవిధాన్ నినాదాన్ని గడపగడపకు తీసుకెళ్లాలి

▶ **మాజీ ఎమ్మెల్యే భో నారాయణరావు పటేల్**



**చట్టం, కుబీర్ :** సవిధాన్ నినాదాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కబీర్ మండలం లోని హల్ద గ్రామం లో మండల అధ్యక్షులు బషీర్ ఆధ్వర్యం లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ అనే కార్యక్రమం లో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ మాట్లాడుతూ .. రైతు బంధు రైతు రుణమాఫీ 80శాతం ఇప్పటి వరకు జరిగింది ఇంకా మిగతా 20శాతం ఉంది అది కూడా రాబోయే రోజుల్లో ఖచ్చితముగా రుణమాఫీ మరియు ఇందిరమ్మ ఇంట్లు మరియు ఇల్లు లేని వారికి ఖచ్చితముగా ఇండ్లను ఇపిస్తాము అని శ్రీ నారాయణ్ రావు పటేల్ గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు . అలాగే దేశం లో కులం పేరిట మతం పేరిట ఘర్షణ సృష్టిస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుంది బీజేపీ ప్రభుత్వం కావున ప్రజలారా రాష్ట్రాన్ని బి ఆర్ ఎస్ పార్టీ మరియు దేశాన్ని బీజేపీ ప్రభుత్వం ఈ రెండు పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి అని అన్నారు. అలాగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదాన్ని గడపగడపాకి తీసుకెళ్ళాలి అని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంధ్రే, బంక బాబు, గోవర్ధన్, వివేక్ , జేడీ రామ్, ఎస్టి సీనియర్ నాయకులు సాహెబ్ రావు లవకుశ గొరనరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చి దేశాన్ని రచ్చ చేయాలనుకుంటున్నారా

▶ **మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్**



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ ఏడ్బీడ్ గ్రామం లో మండల అధ్యక్షులు రాయుల గంగారెడ్డి గారి ఆధ్వర్యం లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ అనే కార్యక్రమం లో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ మాట్లాడుతూ...రైతు బంధు రైతు రుణమాఫీ 80శాతం ఇప్పటివరకు జరిగింది ఇంకా మిగతా 20శాతం ఉంది అది కూడా రాబోయే రోజుల్లో ఖచ్చితముగా రుణమాఫీ మరియు ఇందిరమ్మ ఇంట్లు మరియు ఇల్లు లేని వారికి ఖచ్చితముగా ఇండ్లను ఇపిస్తాము అని శ్రీ నారాయణ్ రావు పటేల్ గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు . అలాగే దేశం లో కులం పేరిట మతం పేరిట ఘర్షణ సృష్టిస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుంది బీజేపీ ప్రభుత్వం కావున ప్రజలారా రాష్ట్రాన్ని బి ఆర్ ఎస్ పార్టీ మరియు దేశాన్ని బీజేపీ ప్రభుత్వం ఈ రెండు పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి అని అన్నారు. అలాగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదాన్ని గడపగడపాకి తీసుకెళ్ళాలి అని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అది మార్కెట్ కమిటీ చైర్మన్, సారంగాపూర్ ముధోల్ ఇన్చార్జి రాష్ట్ర మహిళా ఉప అధ్యక్షురాలు కృష్ణవేణి,నిర్మల్ జిల్లా మహిళా బ్లాక్ కమిటీ అధ్యక్షురాలు లక్ష్మి,కొట్టే శేఖర్, శంకర్ చేంధ్రే, ముత్యం రెడ్డి, ప్రెమ్నాథ్ రెడ్డి, ఎస్.కె అజీమ్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ వృత్తిలో ప్రజలతో మమేకం కావడం గొప్ప విషయం



▶ **మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్.....**

**చట్టం మద్నూర్;** డి భీమ్ రావు నాయబ్ తహసిల్దార్ మద్నూర్ ఈ నెల 31 తో ఉద్యోగ విరమణ అవుతున్న సందర్భంగా మద్నూర్ తహసీల్దార్ కార్యాలయం లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉద్యోగ వృత్తిలో చిన్న పోస్ట్ నుండి ప్రజలతో మమేకం అవుతూ ఇటు ప్రభుత్వ బాధ్యత అటు ప్రజల సమస్యలు తీర్చడంలో , తెలుసుకోవడంలో, ప్రభుత్వం అప్పజెప్పిన పనులు చేయడం 365 రోజులలో ఎప్పుడూ ఫోన్ వచ్చిన పనిచేసేది రెవిన్యూ శాఖనే అని అన్నారు. ఈ పని ఒత్తిడిలో చాలా మంది పని ఒత్తిడి వలన అనారోగ్యం పాలైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అయిన వెనకంజ వేయకుండా ఉద్యోగ విరమణ వరకు విజయవంతంగా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. TGRSA జిల్లా అధ్యక్షులు బాన్సువాడ నాయబ్ తహసీల్దార్ సంగమేశ్వర్ మాట్లాడుతూ భీమ్ రావు గారు 24 సంవత్సరాల సేవలోVRO, సీనియర్ అసిస్టెంట్ మరియు డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. బాన్స్‌వాడ, మద్నూర్ మరియు ఆర్మూర్ ప్రాంతాల్లో ఆయన సేవలు ప్రజలకు మరపురానివిగా నిలిచాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం డి ముజీబ్ గారు , ఉద్యోగ విరమణ చేస్తున్న భీమ్ రావు గారి సతీమణి, కుమారుడు శేఖర్, రిటైర్డ్ నాయబ్ తహసిల్దార్ రాచప్ప , మద్నూర్ మండల నాయబ్ తహసీల్దార్ ( ఎలక్షన్ సెక్షన్)శివ రామకృష్ణ, గిర్ధవర్ ఎం శంకర్, జూనియర్ అసిస్టెంట్ రవి(TGRSA జిల్లా ఉపాధ్యక్షులు), కావేరి, సతీష్, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

▶ **మహిళలకు అవగాహన కల్పించిన డాక్టర్ శ్రావణ్ కుమార్**



**చట్టం, శంకరపట్నం :** మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ శ్రావణ్ కుమార్ మహిళలకు అవగాహన కల్పించారు. శంకరపట్నం మండలంలోని మొలంగూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్య మహిళా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. సూపర్‌వైజర్ పద్మ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గురించి, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సరోజన, ఏఎన్ఎం గీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా బోస్లే మోహన్ రావు పటేల్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు



**చట్టం, భైంసా;** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం ధారాబ్జి ఫ్యాక్టరీలో శుక్రవారం బ్రూస్లీ మోహన్ రావు పటేల్ దంపతులకు వారి అభిమానులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి , మిఠాయిలు తినిపించి టపాకాయలు కాలుస్తూ ఘనంగా పెళ్లిరోజు వేడుకలను జరుపుకున్నారు. అనంతరం కొందరు అభిమానులు మాట్లాడుతూ... ఇప్పటికే సీనియర్ బిజెపి నాయకులు ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ ఇటీవల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా తమ వంతు సహకారంగా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం మే కాకుండా బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం ఇల్లు లేని పేద నిరుపేద కుటుంబాలకు తమ సొంత ఖర్చులతో కూడగట్టి ఇల్లు నిర్మించడం అనేక సమస్యలతో సతమతమవుతున్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఔరా అనిపిస్తున్న బోస్లే మోహన్ రావు పటేల్ కు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు అందరూ సంబరాలు మునిగారు. దీనితో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారికిమోహన్ రావు పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ ను పరామర్శించిన మిత్ర బృందం

▶ **రూ.20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని శుక్రవారం స్వ గ్రామం చిన్న రాజు పల్లిలో ఆయన కుటుంబాన్ని 199 8 99 జెడ్ పి ఎస్ ఎస్ కాల్వ శ్రీరాంపూర్ నందు చదివిన పదవ తరగతి మిత్ర బృందం పరామర్శించారు. ఇటీవల జనవరి 4న రోడ్డు ప్రమాదంలో కుడి కాలును కోల్పోయిన బందెల రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక భరోసా అందిస్తూ మిత్రబృందం రూ.20వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ ద్వారా సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని భరోసాన్ని కల్పిస్తూ అభిప్రాయం వ్యక్తం చేశారు. మిత్ర బృందం తంగళ్ళపల్లి ప్రవీణ్. ఎస్ రవి. కత్తుల రాజేందర్ కానుగంటి రాజేందర్ అల్లముల దేవేందర్ యాదవ్ . ఆర్ శ్రీనివాస్. ఓ లాల. రాజేందర్. బండారి చంద్రకళ మోసం నిర్మల మిత్రబృందం అందరి సహకారంతో వీరి కుటుంబానికి అందించారు.

## నిజాయితీ చాటుకున్న బాసర ఆలయ సిబ్బంది



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన జ్యోతి అనే మహిళ తమ విలువైన నగదు పర్సును ఆలయంలో వదిలి వెళ్లడంతో పూజల అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది నరేష్ హోంగార్డ్ శ్రీనివాస్ కు 3 00 రూపాయలు భక్తురాలికి అప్పగించడంతో ఆలయ సిబ్బందితో పాటు పలువురు భక్తులు గ్రామస్తులు వీరికి అభినందించారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :**మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. అనంతరం సామూహిక ప్రార్థన జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు. ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు MA హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్, మాజీ ACP HABEEB ఖాన్, జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ ఖైర్ అధ్యక్షులు సయీద్, MA MOYEED, MA HAADI, JUBER, MASOOD BEG, లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం, ఖలీల్, మతీన్, బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న దీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు, సోదరీమణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సయ్యద్ మొబినొద్దీన్, జావిద్, ఉప్పు రాజ్ కుమార్, ఖదీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్ (రఫ్), మొబీం, ఆదిల్ ఖాన్, తౌఫిక్, రిజ్వాన్, జహీర్, జుబేర్, రఫీ ఉల్లా ఖాన్, ముభాషీర్, అథిక్, మునీర్, అఫ్జల్ బాబా, మొబీం, సయ్యద్ యజాజ్, డాక్టర్ అజీజ్, ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్, నల్ల తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో BRS నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి భిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు BRS నాయకులతో పాటు పట్టణం లోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పుర కమిషనర్ గద్దె రాజుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. తమ కాలనీలో ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ల నుండి లీకేజీలు అవుతూ మంచినీరు రోడ్లపై వృధాగా పోతుందని, లీకేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, వచ్చేది వేసవికాలం కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్యలు తెలిత్తకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ప్రజలు నివాసముంటున్న ఇండ్లలోకి కోతులు విపరీతంగా చొరబడి నిత్యవసర సరుకులు ఎత్తుకోవడంతో పాటు మనుషుల పైకి కోతులు భౌతిక దాడులకు దిగుతున్నాయని దీంతో కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కమిషనర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తగరం కరుణాకర్, దబ్బెటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఠాగూర్ ఉపేందర్ సింగ్ జన్మదిన వేడుకలు



**చట్టం,కొత్తపేట:** కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ లో తన నివాసంలో అభిమానుల మధ్య బంధుమిత్రుల సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ..నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఠాకూర్ ఉపేందర్ సింగ్ మాట్లాడుతూ..నా పుట్టినరోజు వేడుకలు మీ అందరి సమక్షంలో జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని,మరియు తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుందర్ నారాయణ, సంగ్రం, శేఖర్,జంగారెడ్డి, మున్నాభాయ్, వజీర్ కుమార్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దీవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన చైతన్యపురి డివిజన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



**చట్టం,చైతన్యపురి:** చైతన్యపురి డివిజన్ లోని న్యూ దిల్ సుఖ్ నగర్ ద్వారకాపురం, న్యూ ఇందిరానగర్ కాలనీలలో సీసీ రోడ్స్ శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, న్యూ దిల్సుఖ్నగర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ రోజా పద్మిని, సంతోష్, భాస్కర్, ద్వారకాపురం సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు ప్రసాద్, అజయ్ , సుబ్బారెడ్డి, అర్చన, కవిత, అనురాధ, జ్యోతి,న్యూ ఇందిరానగర్ కాలనీ అధ్యక్షులు నరేష్, కాలనీ సభ్యులు శివ, కృష్ణ, ఐలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది..

## బాధిత కుటుంబానికి పరామర్శ

- అగ్నివీర్ యువకుడికి ఘన సన్మానం
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**చట్టం, బాసర :**నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని ఓని గ్రామంలో ఇటీవల మైలారం సాయినాథ్ గుండెపోటుతో మృతి చెందగా శుక్రవారం ముదురు నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ నేరుగా బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి మరణానికి గల కారణాలను తెలుసుకొని పరామర్శించారు. గ్రామస్తుల ఇంటి సభ్యుల కథనం గత మూడు సంవత్సరాల క్రితమే తండ్రి దేవన్న చనిపోవడంతో పేద నిరుపేద కుటుంబానికి చెందిన మైలారం సాయి కుటుంబం కుంటుపడిందని తెల్పడంతో ఎమ్మెల్యే తమ ఔన్నత్యాన్ని చాటి ఇద్దరు విద్యార్థులకు డిగ్రీ వరకు ఉచితంగా విద్య బోధన అందిస్తానని రెండు ఇందిరమ్మ ఇండ్లు ఉచితంగా కట్టిస్తానని హామీ ఇచ్చారు. మీ వెంట నేనుంటా అంటూ అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి అని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నేరుగా ఇటీవల అగ్ని వీరు జాబితా విడుదల కాగా గ్రామం నుండి యోగేష్ అనే యువకుడు ఎంపిక కాగా అతనికి విశాల తో ఘనంగా సన్మానించారు. దేశ పౌరునిగా ఎంపిక కావడం గర్వకారణమని వారికి ప్రశంసల జల్లు కురిపించారు. వీరి వెంట గ్రామానికి చెందిన యోగేష్ రవి, సిద్ధార్థ శివాజీ రామారావు రాములు సిహెచ్ సాయినాథ్ శ్రీను యాదవ్ పట్టిపురం సతీష్ గ్రామస్తులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షులు గా పోలోజు శ్రీనివాస్



**చట్టం కోరుట్ల ప్రతినిధి:**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఎండపల్లి మండలం లోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మి నారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందున, బీసీలను చైతన్య పరుస్తూ, వివిధ బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నందుకు గాను పోలోజు శ్రీనివాస్ ను ఎండపల్లి అధ్యక్షుని గా నియమించినట్లు మునిపట్ల లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన మునిపట్ల లక్ష్మినారాయణ కు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, కొండపల్లి మండలంలోని అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్ని చైతన్యావంతులను చేయుటకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత పర్యటనపై సమీక్ష..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇసానపల్లి రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి విచ్చేస్తున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత కార్యక్రమం విజయవంతం చేయడానికి రామారెడ్డి మండల పార్టీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథరెడ్డి ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సూచన మేరకు కార్యకర్తలంతా ఎనిమిది గంటలకల్లా బైకులపై రామారెడ్డి చేరుకోవాలని అన్నారు రామారెడ్డి లోని మోడల్ కాలనీ నుంచి ర్యాలీగా గుడి వరకు వెళ్లాలని పూజలు నిర్వహించిన అనంతరం కామారెడ్డి లో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు మొట్టమొదటిసారిగా రామారెడ్డి కాస్తున్న ఎమ్మెల్సీ కవిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కోరడం జరిగింది దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత కామారెడ్డికి శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు అంతకుముందు నాయకులు అందరూ కలిసి కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మాజీ రైతుబంధు అధ్యక్షుడు నారాయణ రెడ్డి కాలభైరవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా విసనపల్లి మాజీ సర్పంచ్ శంకర్ గంగాధర్ రామారెడ్డి మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ టిఆర్ఎస్ నాయకులు నాయకులు సంతోష్ రెడ్డి మైపాల్ రెడ్డి మల్లేష్ జంగం లింగం కిరణ్ కుమార్ రెడ్డి మైపాల్ రాజనర్సు హనుమయ్యల రాజయ్య బల్దేవ్ అంజయ్య సుధాకర్ కాసర్ల రాజేందర్ తో పాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఒకే దేశం... ఒకే ఎన్నికలు తప్పకుండా జరగాలి



- భారతదేశానికి ఎన్నికల ఆర్థిక భారం తగ్గించాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్

**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ బజార్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక" పై బీజేపీ కార్యకర్తల అవగాహన వర్క్ షాప్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ దుర్గం అశోక్ నేత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విషయం ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదించిన విషయం కాదని, 1980 సంవత్సరంలో అప్పుడున్న ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ నివేదించిందాన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు ఎలక్షన్ నిర్వహించడం సమస్యాత్మకంగా మారిపోయిందని ఈ విధానాన్ని మార్చాలని జాతీయ ఎలక్షన్ కమిషన్ సూచించిందని వివరించారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1957, 62, 67 సంవత్సరంలో మాత్రమే ఏకరూప ఎన్నికలు జరిగాయని, అనేక కారణాలవల్ల కొన్ని రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించడం, ప్రభుత్వాలు కూలిపోవడం వలన ఈ నిర్వహణ ఆగిపోయిందని వెల్లడించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించకపోవడం వలన దేశ ప్రజలు ఎన్నికల కోడ్ తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశ రక్షణ నిర్వహిస్తున్న పారా మిలిటరీ బలగాలు ప్రతిసారి ఎన్నికల నిర్వహణ విధులు నిర్వహించడం వలన వారు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కమిటీ పూర్తి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందేలా కృషిచేసి జమిలి ఎన్నికలు నిర్వహించి భారతదేశానికి ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోషం, తిరుపతి, పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్సింగ్, మాజీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ . బీజేపీ నాయకులు బంగారు వేణు గోపాల్, కట్ట ఈశ్వర చారి, దండు రాజేందర్, వైద్యశ్రీనివాస్. మోత్కూరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ సహకార సంఘం యొక్క 58వ మహాజనసభ



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం యొక్క 58 వ మహాజన సభ సంఘం సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఇట్టి మహాజన సభ నందు
1. సంఘం యొక్కలావాదేవీలను చర్చించి ఆమోదించబడింది.
2. సంఘ రైస్ మిల్ స్థలం నందు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయుటకు తీర్మానించనైనది.
3. సంఘం నందు గల రైతుల రుణాలు ఏకకాలంలో 2 లక్షల లోపు రుణమాఫీ చేయాలనీ తీర్మానించనైనది
4. బ్యాంకు వారు సంఘం నందు గల రైతుల గడువు మీరిన రుణాలను రెన్యువల్ చేయించి రెన్యువల్ శాతం పెంచాలని ఆదేశించనైనది
5. ప్రభుత్వం జొన్న కొనుగోలు కేంద్రం ను త్వరితగతిన ప్రారంభించాలని మరియు ఎకరానికి 25 క్వింటాలు వరకు జొన్న పంట కొనుగోలు చేయాలనీ తీర్మానించనైనది
ఇట్టి మహాజన సభ నందు సంఘం మేనేజింగ్ డైరెక్టర్ P. క్రాంతి కుమార్, వైస్ చైర్మన్ యాదరవ్, సంఘ డైరెక్టర్లు ధర్పల్ సంజు, పోతుల అశోక్, సాయిని శంకర్, శంకర్ నాయక్ అనిశెట్టి శివరాజ్ యాదరవ్, చంద్రకాంత్ పటేల్ మరియు కార్యదర్శి శ్రావణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రబి సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వరి కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ త్రాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఓ పాపయ్య, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి బకాయిలు చెల్లింపులో రాష్ట్ర స్థాయి అవార్డు

- జిల్లా కలెక్టర్ ఆవిలాస అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** శ్రీనిధి రుణ బకాయిల వసూలులో ఉత్తమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి అవార్డు సాదించిన అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో శ్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రస్థాయిలోనే రెండవ స్థానంలో నిలిచి, ఇటీవలి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్న లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి, అధికారులకు కలెక్టర్ శాలువాతో సన్మానించి ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా తమ స్థానం సంపాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి అవార్డులను మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, మండల సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ముందస్తు ఉగాది ఉత్సవాలు

- శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో ముందస్తుగా ఉగాది ఉత్సవాలను జరుపుకోవడంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉగాది ఉత్సవాల్లో పాల్గొని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు



**చట్టం నస్రుల్లాబాద్ :** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఉర్దూ మీడియం స్కూల్లో శుక్రవారం నసురుల్లాబాద్, బీర్కూరు ఉమ్మడి మండల మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ , ఆర్ఐ సాయిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, మాజీ జిల్లా కోఆప్షన్ మజీద్ , మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ ,సదర్ కలీల్ యూసుఫ్ , మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు , మైషా గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, ఇమ్రాన్ ఫయాజ్ ,ఉమ్మడి మండల, మైనార్టీ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాసుల బాల్ రాజ్



**చట్టం , మోస్రా :** నిజామాబాద్ జిల్ల బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ ఖలేఖ్, రుద్రూర్ మండల తహసీల్దార్ సాయిలు , రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్, శంకర్ , మాజీ జెడ్పిటిసి నరోజి గంగారాం , పత్తి రాము , పార్వతి ప్రవీణ్ ,ఇమ్రాన్ , సాబేర్ ,జమీల్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పోచారం, కాసుల



**చట్టం, బీర్కూర్ :**బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల పరిధిలోని మైలారం సొసైటి పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మరియు బీర్కూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు..ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. మన నియోజకవర్గంలో యాసంగి వరి ధాన్యం కోతలు అన్ని జిల్లాలలో పోలిస్తే ముందస్తుగా ప్రారంభమయ్యాయి, అందుకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నాము,రైతులకు ఎటువంటి నష్టం జరుగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న సన్నం రకం ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది. కావున రైతులు సద్వినియోగం పరచుకోవాలి,ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320 రూపాయలకు,కామన్ గ్రేడ్ రూ.2300 రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17% లోపు ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు.ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బట్టలు పంపిణీ



**చట్టం, కుంటాల :** కుంటాల మండలం అందాకూర్ గ్రామానికి చెందిన ముద్దం ప్రమోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారు వినూత్న రీతిలో అర్థిక సాయంతో శుక్రవారం మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం అంజనేయులు జైసా మండలం తదితర ప్రాంతాలలో గల నిరుపేదలకు 25 మందికి దుస్తుల దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విట్టల్ కాంబ్లె బాన్ని బి తాజా మాజీ సర్పంచ్ పోశెట్టి పంచాగుడి తాజా మాజీ సర్పంచ్ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## "సీసీ రోడ్డు" పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున అప్ప





**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో భద్రతాండా లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహకారంతో సీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ .5 లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప మరియు బిచ్కుంద మఠాధిపతి సోమలింగ శివాచార్య మహారాజ్ తో కలిసి కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ ,బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ , నౌషా నాయక్ , మాజీ ఎంపీటీసీ గుండెల్లో రాజు పటేల్ , గోపనపల్లి శంకర్ పటేల్ , తుకారం ఖలీల్, సొసైటీ డైరెక్టర్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం/ పరకాల ;**మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని జామా మసీదు నందు మరియు ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ లోని పద్మావతి గార్డెన్స్ నందు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ ధర్నా



**చట్టం బిచ్కుంద ;** శుక్రవారం రోజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్ కు న్యాయం జరగాలి. నస్రుల్లాబాద్ సూపర్వైజర్ వాణి మేడం గారి దౌర్జన్యాలకు బొమ్మన్ దేవుపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ అంగన్వాడి సెంటర్లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. ఈ విషయమై ప్రాజెక్టు పరిధిలోని ప్రతి గ్రామ అంగన్వాడీ టీచర్ బాన్సాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి అంగన్వాడీ టీచర్ సువర్ణ గారికి న్యాయం కావాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ గారు మాట్లాడుతూ న్యాయ విచారణ జరిపించి కచ్చితంగా న్యాయం చేస్తాం ఏ టీచర్ కూడా ఆత్మహత్యాయత్నం చేయకూడదని అంగన్వాడీ టీచర్లందరినీ సూచించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ అన్న. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు. ఎండి. ఖలీల్. గార్లు మాట్లాడుతూ ఏ టీచర్ కూడా ఇలాంటి ఆత్మహత్యయత్నం చేయరాదని ప్రతి టీచర్ కి విజ్ఞప్తి చేస్తూ. ఇప్పటికైనా అధికారుల ఒత్తిడి దౌర్జన్యాలు ఆపాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు వాణి సూపర్వైజర్ గారిని ప్రాజెక్టు నుండి బదిలీ సబ్ కలెక్టర్ గారికి సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేస్తూ అంగన్వాడీ టీచర్లకు వీరి దగ్గర ఉన్న పాత ఫోన్ లను తీసుకొని పెద్దయి ఫోన్లు ట్యాబులు 5 జిబి రామ్ ఫోన్లను తక్షణమే అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- **ఎలాంటి ఆహారం తీసుకోకుండా దాదాపు 15 గంటలు రోజా పట్టడం గొప్ప విషయం**



**చట్టం, బోథ్ :** బోథ్ పట్టణంలోని జామ మస్జీద్ లో శుక్రవారం రోజు నిర్వహించిన ఇఫ్తార్ పార్టీకి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలకు, యువకులకు ఖజూర్ తినిపిస్తూ రోజని విరమించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అంత ముస్లిం సోదరులందరు ఆహారం తీసుకోకుండా దాదాపు 15 గంటలు కనీసం నీరు కూడా తాగకుండా రోజా చేపడతారని రంజాన్ సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులకు ఉచిత వైద్య పరీక్షలు

- **జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యధికారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు అందజేశారు. ఇట్టి పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు , పోలీస్ సిబ్బందికి ఈ రోజు నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు. ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా ఆనందంగా ఉన్నది అని అన్నారు . ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, ఎస్ఐ లు , ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## సేవాలాల్ మార్గంలో గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్

- **సామాజిక సేవలో డాక్టరేట్ ప్రధానం**



**చట్టం, మహబూబాబాద్ ప్రతినిధి :**సామాజిక సేవలో డాక్టరేట్ ను అందుకున్న ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ వాంకుడోతు గోపీనాథ్ ను ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ & మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించడం అందులో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత వాంకుడోత్ గోపీనాథ్ కు సామాజిక సేవా మరియు విద్యారంగంలో ఒక గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి డాక్టరేట్ దక్కడం అభినందనీయమని వారు అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషను ఏర్పాటు చేసుకొని తన బాధ్యతగా తన వంతు సామాజిక సేవ చేస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ ను గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ & సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గోపీనాథ్ స్ఫూర్తిని తీసుకొని గిరిజనులు తమకుతోచిన రీతిలో సేవ కార్య క్రమాలు చేయాలని సేవలాల్ మహారాజ్ చూపించిన మార్గంలో గిరిజనులు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు భానోతు లక్ష్మణ్ నాయక్, వీరన్న నాయక్, వివేకానంద, వెంకన్న నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

- **హాజరైన నిజాంసాగర్ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**




**చట్టం నిజాంసాగర్ :**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పిట్లం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నెలవంక చూసినప్పటి నుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్లం, పెద్ద కొడప్గల్, నిజాంసాగర్,మహమ్మద్ నగర్ మండల ముస్లిం సోదరులు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,ముస్లిం సోదరులు అనీస్ పటేల్, ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్



- **శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**చట్టం రామగుండం కమిషనరేట్:**రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు 1659, జి. రవీందర్ కుమార్ 1850, ఏ ఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ 2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపర్డెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ములుగు జిల్లా విద్యార్థులు



**చట్టం/ పరకాల ;**హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రోజున ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపూర్ పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్లో భాగంగా శుక్రవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ట్వినింగ్ స్కూల్స్ అంటే వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన పాఠశాలల మధ్య భాగస్వామ్యం. ఈ భాగస్వామ్యం ద్వారా పాఠశాలల మధ్య ఉత్తమ అభ్యాసాలు,వనరులను పంచుకునే వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం అని అన్నారు. ములుగు జిల్లా నుంచి రావడం వారి ఉపాధ్యాయ బృందానికి మా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన విద్యార్థిని విద్యార్థుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అదేవిధంగా పాఠశాలకు సందర్శనకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు టి. ఓదేలు మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాల చాలా బాగుందని, ఇక్కడ ప్రార్థన జరిగే విధానము చాలా బాగుందని, పాఠశాలలోని లైబ్రరీ, వంటగది, తరగతి గదులను, కిచెన్ గార్డెన్ , ఆట స్థలమును, సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని,ఇక్కడ జరిగే వినూత్న బోధనా పద్ధతులను, ప్రత్యక్ష పరోక్ష బోధనా పద్ధతులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇక్కడ అన్ని వసతులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడ ఉన్నాయని తెలుసుకుని ట్వినింగ్ స్కూల్లో భాగంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇక్కడ తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఇక్కడి పాఠశాల వాతావరణం చూసి పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని ఆనందాన్ని సంతోషాన్ని మా పిల్లలు పొందాలని కూడా అన్నారు. స్కూలు ప్రాంగణంలోని అంగన్వాడి సెంటర్ ను కూడా సందర్శించి చాలా బాగుందన్నారు. అనంతరం ఇరు పాఠశాల పిల్లలు సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ,ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఓదేలు ఉపాధ్యాయులు బి.కమలాకర్ డి.సదయ్య పి.రాకేష్, యం.రేవతి, యస్ .సదానందం, ఐఆర్పి, రమేష్ ,అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ఇంటింటికీ కాషాయ జెండా పంపిణీ




**చట్టం /పరకాల ;** పరకాల పట్టణంలోని 9వ వార్డులో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 9వ వార్డు బిజెపి నాయకుడు సంగా పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఓం జెండా (కాషాయం జెండా) లు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పైన కాషాయ జెండా ఎగరవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, నాయకులు కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, సంగా నరేష్, మెంతుల సురేష్, ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, వేముల అశోక్, కందుకూరి గిరిప్రసాద్, సదానందం, శ్రీధర్, మోహన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్యటనను విజయవంతం చేయాలి..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత పర్యటన విజయవంతం చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పడేగేలా రాజేశ్వర రావు కోరారు. శుక్రవారం కామారెడ్డి లోని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించే శుభం కన్వెన్షన్ హాల్ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ అనుబంధ సంస్థలు , అని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు. అదేవిధంగా రామారెడ్డి మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో కూడా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చల్లా పరామర్శ..



**చట్టం / పరకాల ;** ఆత్మకూరు మండలం పెంచికల పేట గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కోరే రమేష్ తండ్రి సాంబయ్య ఇటీవలే మృతిచెందడంతో వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల మాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షలకు ఖరారైన తైబజార్ వేలం పాట



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజు పట్టణంలోని రోజువారి, వారాంతం సంత, తైబజార్ వేలం పాటను ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ వేలం పాటకు షఫీ, తలారి చందు, మోహిద్ లు పోటీ పడగా రూ.30 లక్షల రూపాయలకు షఫీ తైబజార్ వేలం పాట ద్వారా కైవసం చేసుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు
- హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ,సంబంధిత ఎంపీడీవోలతో హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చు అని అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 రోజున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని, ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిరమ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్యరేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 31 మార్చ్‌లోగా జీఎస్టీ పన్ను చెల్లించాలి

**చట్టం న్యూస్ మెదక్ ప్రదినిది :** ఎస్టీ కమిషనర్ హరిత తెలిపారు. జీఎస్టీ అమలు లోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపు దారులు ఎదుర్కొన్న వివిధ సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసములు ఏర్పడినవి. వీటిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, జరిమానా మరియు వడ్డీ చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, సదరు పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణించి ప్రభుత్వం అట్టి పన్ను ను చెల్లించినచో జరిమానా, వడ్డీలను మాఫీ చేయుటకు ఒక పథకం ప్రవేశ పెట్టినది. దీని ప్రకారం, 2017 18, 2018 19 మరియు 201920 సంవత్సరాలకు గాను మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై వేసిన జరిమానా (పెనాల్టీ) మరియు వడ్డీలు మాఫీ చేయబడతాయి. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్ట్ లో ఛాలెంజ్ చేసిన మదింపు ఉత్తర్వులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, సదరు మదింపు చేసిన పన్ను ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంను వినియోగించుకో దలచిన పన్ను చెల్లింపు దారులు 31 మార్చ్ 2025 లోగా పన్ను చెల్లించి, 30 జూన్ 2025 లోగా జీఎస్టీ పోర్టల్ ద్వారా సదరు దరఖాస్తును సమర్పించవలసి ఉంటుంది. కావున, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, గడువుముగియడానికి యింకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న కారణంగా ఆసక్తి గల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు తో నిమిత్తం లేకుండా గడువులోగా పన్ను చెల్లించవలసినదిగా సెంట్రల్ జీఎస్టీ మరియు కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్, స్టేట్ జీఎస్టీ కమీషనర్ హరిత తెలిపారు. గడువులోగా పన్ను చెల్లించుటలో గాని, ఆ తర్వాత దరఖాస్తు చేయడంలో గాని ఎటువంటి సమస్యలు వచ్చినా లేదా మరిన్ని వివరములు తెలవాలి?

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియపై లబ్ధిదారులకు అవగాహన



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో హౌసింగ్ ఎండి, వీపీ గౌతమ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల బాల్ నగర్ లో హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారుల సమస్యలను అడిగి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో హౌసింగ్ ఎండివీపీ గౌతమ్ పాల్గొని మాట్లాడుతూ బాలనగర్ గ్రామంలో అర్హత గల వారికి 117 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులే ఫోటో తీసి పంపిన యెడల వారి ఖాతాలలో దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందో అంతే పెట్టుకోవాలని అదనంగా ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని హితవు పలికారు. ఇసుక ఫ్రీగా లభిస్తుందని రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుందన్నారు, స్వయంగా హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ ఇందిర మైండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ సత్ఫలితాల దిశగా ముందుకు పోతుంది.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

- తక్షణసాయంగా 20 ఆర్థిక సాయం
- పరిగి రోడ్డు వెహికల్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – పరిగి రోడ్డు వెహికల్ యూనియన్ అసోసియేషన్ కు చెందిన గోవింద్ నాయక్ అకాల మృతి తీవ్ర ఇబ్బందికి గురిచేసిందని వెహికల్ యూనియన్ అధ్యక్షులు గోపాల్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు రాగడ సానుభూతి తెలియజేస్తూ ..మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్షణ సాయంగా గోవింద్ నాయక్ కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. దాతలకు మృతుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గోపాల్, రవి, రమేష్, అయ్యప్ప రెడ్డి, సత్యం, గురు, సీతారాం, ఠాగూర్, మోహన్, రాష్ట్ర నరసింహులు, కృష్ణ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం /పరకాల ;** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ భార్య పుష్ప ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మలో బిజెపి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మూల్కా ప్రసాద్, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్, సింగవేన భరత్ యాదవ్, సింగారపు శ్రీనివాస్, కాగితాల సాయికుమార్, బత్తుల విశ్వాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా దోచుకుంటున్న మీ సేవ నిర్వాహకులు

- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది...



**చట్టం న్యూస్ కొల్చారం :** కొల్చారం మండల పరిధి లోని అన్ని గ్రామాలకు చెందిన యువకులు ప్రజలు నిత్యం మీ సేవకు వెళుతూ వస్తూ ఉంటారు. అక్కడ ప్రభుత్వం నిబంధనలు మేరకు డబ్బులు తీసుకోరు వారికి ఇష్టం వచ్చినట్టు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని. ప్రజలను సతాయిస్తున్నారు. ఇటీవల రాజీవ్ యువజన పథకం,ప్రభుత్వం ప్రకటించడంతో. పెద్ద ఎత్తున యువత ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో మీసేవ సెంటర్ల వద్దకు వెళ్లి క్యాస్ట్, ఇన్కమ్, లోకల్ కాండేట్, అప్లికేషన్ చేశారు. నియమా నిబంధన ప్రకారం మూడు సర్టిఫికెట్లకు కలిపి 135 అవుతాయి. కానీ ఒక లబ్ధిదారి నుంచి 200 పైన వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 20 రోజులు గడుస్తున్నా సర్టిఫికెట్లు రాకపోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు వచ్చే నెల 5వ తారీఖు చివరి తేదీ కావడంతో తాసిల్దార్ కార్యాలయంలో సర్వర్ రావడం లేదని అధికారులు చేతులెత్తేశారు. దీంతో తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ గఫర్ మియాను వివరణ కోరగా. తాసిల్దార్ మాట్లాడుతూ. ఒక సర్టిఫికెట్ కు 45 రూపాయలు మాత్రమే చెల్లించాలని నిబంధన ఉన్న ప్రజలు ఎందుకు డబ్బులు ఎక్కువగా ఇస్తున్నారని ఈ విషయం కూడా వారికి తెలియక పోవడం బాధాకరమని. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అందరితో కూర్చోబెట్టి మాట్లాడి ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తామని అన్నారు.

## విధినిర్వహణలో రాణిస్తున్న మహిళా అధికారులను సన్మానించిన

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ & సిసిఐ రాష్ట్ర బృందం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – షాద్ నగర్ డివిజన్లో విశేష సేవలు అందిస్తున్న మహిళా అధికారులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) రాష్ట్ర బృందం ఘనంగా సన్మానించింది.మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా, ఆర్డీవో శ్రీమతి ఎన్. ఆర్. సరిత, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సునీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీమతి విజయలక్ష్మిలను గౌరవప్రదంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. ప్రవీణ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ...మహిళలు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారు. వారి సేవలు వెలకట్టలేనివి. అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం లేకుండా పురోగతి సాధ్యం కాదన్నారు.సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు మాట్లాడుతూ...షాద్ నగర్ మహిళా అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం గర్వించదగిన విషయమని తెలిపారు.సిసిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. ప్రవీణ మాట్లాడుతూ..."మహిళా అధికారుల కృషిని గుర్తించి సన్మానించడం ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు.

## ప్రజా బలం, బి.సి.ఎన్ ఛానెల్ రిపోర్టర్ గడ్డం ప్రశాంత్ కుమార్ ను పరామర్శించిన జర్నలిస్ట్ నేతలు



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన ప్రజా బలం, బి.సి.ఎన్ రిపోర్టర్ గడ్డం ప్రశాంత్ కుమార్ ఇటీవల హనుమాన్ మాల వేసుకున్న రోజే భోజనం చేస్తూ ఫిట్స్ వచ్చి వెనుకకు పడిపోవడంతో రెండు కాలర్ బోన్స్ విరిగిపోయి స్పృహ కోల్పోగా హుటాహుటిన 108 అంబులెన్స్ వాహనంలో మొదటగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యుల సలహా మేరకు కొంపల్లి లోని సాయి సిద్ధార్థ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించి నాణ్యమైన చికిత్స అందించారు. రెండు కాలర్ బోన్స్ కి శస్త్రచికిత్స సర్జరీ చేశారు. కాగా శుక్రవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.శివ శంకర్ గౌడ్, గైనిబైటి భాస్కర్ గౌడ్, ఎన్.వెంకటేష్ లు పరమార్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సాయి సిద్ధార్థ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడారు. గడ్డం ప్రశాంత్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో తూప్రాన్ మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ బైరం సత్య లింగం, కోర బోయిన ప్రవీణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ టాక్సలు చెల్లెచం



**చట్టం ఆర్మూర్:** మేము మున్సిపల్ కార్యాలయానికి మున్సిపల్ ట్యాక్సలు చెల్లించం అంటూ ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పదవ వార్డు టీచర్స్ కాలనీ కెనాల్ కట్ట కాలనీవాసులు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం రోజు ముట్టడించారు. మున్సిపల్ టాక్సు చెల్లించం అంటూ కమిషనర్ రాజును నిలదీసిన కాలనీవాసులు. టాక్సీలు చెల్లించకపోతే కుళాయిలు ఎలా మూసివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కాలనీవాసులు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మేం టాక్స్ చెల్లించం అంటూ మున్సిపల్ కమిషనర్ రాజును నిలదీశారు. తమ పేరు మీద టాక్సీలు రానప్పుడు మున్సిపల్ ట్యాక్సీలు ఎలా చెల్లించాలి అంటూ ప్రశ్నించారు. పరిస్థితి ఉధృతకు దారి తీసింది. దీంతో ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించ ప్రయత్నించారు. కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ రాజుకు మెమొరండాన్ని అందజేశారు. సమస్యను పరీక్షిస్తామని మున్సిపల్ అధికారులకు సహకరించాలని ప్రభుత్వానికి టాక్స్ లు చెల్లించాలన్న మున్సిపల్ కమిషనర్ రాజు.

## నిఘా నీడలో మున్సిపల్ కార్యాలయం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మొత్తం 29 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయా సెక్షన్ల వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేటి కాలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆవశ్యకత పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలోని ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన చెప్పారు.

## గల్ఫ్ కార్మికుడికి ఆపన్న హస్తం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కొరకై 5 లక్షల ఎల్ వో సి మంజూరు చేయించిన విప్



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన జమ్మికుంట మహేందర్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


## హోటళ్ల తనిఖీలపై అభ్యంతరం వ్యక్తం చేసిన స్టార్ బావార్చి నిర్వాహకుడు

- మున్సిపల్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి. ఇఫ్రాన్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – కొత్తూరు మున్సిపల్ అధికారుల తనిఖీల టార్గెట్‌గా తానే మారానని స్టార్ బావార్చి హోటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తన హోటల్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని పదే పదే తనిఖీలు నిర్వహించడంతో వ్యాపారం దెబ్బతింటోందని వాపోయారు.నగరంలో అనేక హోటళ్లు ఉన్నప్పటికీ, అధికారులు మా హోటల్‌పైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మిగతా హోటళ్లలో తనిఖీలు చేపట్టకుండా కేవలం మమ్మల్ని టార్గెట్ చేయడంలో దురుద్దేశం ఉన్నట్లు అనిపిస్తుందన్నారు.తనిఖీల పేరుతో తన హోటల్‌ను పేరు ప్రఖ్యాతలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇది కస్టమర్ల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఇఫ్రాన్ ఆరోపించారు. "మా హోటల్ లో అపరిశుభ్రంగా ఉన్నాయంటూ ఫైన్‌లు వేస్తున్నారు. కానీ కుళ్లిపోయిన పదార్థాలు ఉన్నాయనే నిర్ధారణ ఎలా చేశారు? వాసన వచ్చిందా? ల్యాబ్ టెస్టులు నిర్వహించారా?" అని ప్రశ్నించారు.తన హోటల్ ఆధారంగా 20 మందికి జీవనోపాధి ఉందని, పదే పదే తనిఖీల కారణంగా వ్యాపారం దెబ్బతింటోందని అన్నారు. "హోటళ్లపై భారీ పెట్టుబడులు పెట్టాం. ఇలా బదనాం చేస్తే కస్టమర్లు ఎలా వస్తారు?" అని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, మున్సిపల్ అధికారుల సూచనలను పాటించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, కానీ తనిఖీలను పారదర్శకంగా నిర్వహించాలని ఇఫ్రాన్ కోరారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు చేయూత: వట్టిపల్లి జానీ



**చట్టం, ఎల్బి నగర్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు,ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుకులు వట్టిపల్లి జానీ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ తో పాటు, స్వయం ఉపాధి పథకాలు ప్రవేశ పెట్టడం హర్షణీయం అని కొనియాడారు. ఈ పథకం ద్వారా వెనక బడిన వర్గాల యువతకు, కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. యువత భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు.

## కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- నియోజకవర్గ అభివృద్ధే నా ప్రథమ లక్ష్యం – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్‌లో 218 మంది లబ్ధిదారులకు రూ.2.18 కోట్లు విలువైన చెక్కుల పంపిణీ
- సీఎం సహాయ నిధి కింద 65 మందికి రూ.24.05 లక్షల చెక్కులు పంపిణీ
- మొత్తం 2.42 కోట్ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేత



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – షాద్ నగర్ ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం నా బాధ్యత. నా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కొందుర్గ్, చౌదర్ గూడెం, కొత్తూర్, కేశంపేట్, నందిగామ మండలాలకు చెందిన 218 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2 కోట్లు 18 లక్షల 5,288 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదనంగా, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24 లక్షల 5 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 2 కోట్లు 42 లక్షల 30,288 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# క్యాన్సర్ తో పోరాడుతున్న బోనాల సంతోష్

- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ::**రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం అది కాయ కష్టం చేస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబంలో క్యాన్సర్ రూపంలో వచ్చిన ఉపద్రవానికి ఆ కుటుంబం తల్ల డిల్లి పోతుంది అయ్యో కొడకా ఎంత పెద్ద రోగం వచ్చింది కొడకా అంటూ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం. వివరాలకు వెళితే మహా ముత్తారం మండలం ములుగు పెళ్లి గ్రామంలో బోనాల బాబు కవితలకు ఏకైక పుత్రుడు బోనాల సంతోష్ ఇంటర్మీడియట్ వరకు చదివిన సంతోష్ చదువుకు సరైన ఉద్యోగం లేక లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి క్యాన్సర్ వ్యాధి సోకింది. రెండు నెలల క్రితమే క్యాన్సర్ వ్యాధి బయటపడడంతో వెంటనే అప్రమత్తమై వివిధ ఆస్పత్రిలో చుట్టూ తిరిగాడు. తదుపరి వరంగల్ లోని ప్రతిమ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చయ్యాయి. డబ్బులు ఖర్చు పెట్టే స్తోమత లేకపోవడంతో బంధుమిత్రుల సలహాలతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీలో జాయిన్ కావడం జరిగింది వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించిన వైద్యులు వారికి దవడ క్యాన్సర్ గా గుర్తించి శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం వారికి నెలకు 20వేల వరకు మందులకు అవసరమవుతూ ఉన్నాయి ఆ మందులు తీసుకోవడానికి కూడా సరైన డబ్బులు లేవు. గుంట భూమి కూడా సంతోష్ పేరు మీద లేదు. కావున దాతలు దాతృత్వంతో సహకరించి బోనాల సంతోష్ ను అన్ని విధాల ఆదుకోవాలని సంతోష్ స్థానిక పాత్రికేయుల ద్వారా కోరుతున్నారు. బోనాల సంతోష్ సెల్ నెంబర్ 9640 884020 కు గూగుల్ పే లేదా ఫోన్ పే చేయాలని వారి తల్లిదండ్రులు దాతల నుండి సహాయాన్ని అభ్యర్థిస్తున్నారు.

# ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : ఎమ్మెల్యే ,జి ఎస్ ఆర్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ;** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,భూపాలపల్లి టౌన్ /ఘనపూర్ మండలం,రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం రోజున భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పోలీసు ఆఫీసు లో పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎస్పీ తో కలిసి,ఘనపూర్ మండలము చెల్పూర్ గ్రామములోని లక్కం జయచంద్ర గార్డెన్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లింసోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి 44 ను పరిశీలించిన పోలీస్ కమీషనర్



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రాంతాలలో భాగమైన జాతీయ రహదారి 44 లో గల పెర్కిట్ బైపాస్ జంక్షన్, కరీంనగర్ అండర్ పాస్ రోడ్డును శుక్రవారం రోజు నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం ఈ ప్రాంతాల్లో జరిగే ప్రమాదాలను ఎలా తగ్గించాలో తగు జాగ్రత్తలను పోలీస్ డిపార్ట్మెంట్ వారికి, హైవే డిపార్ట్మెంట్ వారికి సూచనలు తెలిపారు. అదేవిధంగా వాహనదారులకు హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పక ధరించవలసిందని తెలిపారు. వాహనాదరులు తప్పనిసరిగా ఆర్టీవో, సూచనలు పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ, ఆర్మూర్ ఏసిపి జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్, పోలీసు సిబ్బందితో పాటు ఐరాడ్ ప్రాజెక్టు మేనేజర్ వర్షా, నేషనల్ హైవే సిబ్బంది రామారావు, విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ యూనియన్ అధ్యక్షుడి పెళ్లిరోజు వేడుకలు



**చట్టం కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన న్యూ దుర్గ భవాని లారీ యూనియన్ అధ్యక్షులు కాదురి కృష్ణ వాణి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వివాహం అనేది జీవితంలో చాలా పెద్ద ఘట్టం, ప్రతి ఒక్కరి జీవితం లో .భార్య లేదా భర్త జీవితంలోకి రాగానే అప్పటి వరకు ఉన్న ప్రపంచం వేరు. తర్వాతఉన్న ప్రపంచంవేరు.ఇకవారితోనేసుఖసంతోషాలన్నిటినిపంచుకుంటాం. జీవితం ముగిసేంత వరకు, మన వెన్నంటి ఉండేది జీవిత భాగ స్వామియే. కాబట్టి పెళ్లిరోజు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ప్రాముఖ్యం కలిగి ఉంటుంది. ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మీ దంపతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ కొల్చారం మండల లారీ యూనియన్ తరపున పెళ్లిరోజు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు,చలం శ్రీహరి, దాసు, సోహెల్, కాదురి నరసింహులు, చింతల నరేందర్, కౌడిపల్లి నర్సింలు, కన్నెబోయిన నవీన్, గణేష్, సదాల శ్రీకాంత్, చలం శ్రీకాంత్, ఆయిల్ కృష్ణ తుక్కాపూర్, యాదగిరి, కన్నెబోయిన ఎగొండ అలియాస్ (ప్రిన్స్ ) కన్నెబోయిన సత్యనారాయణ, కొంగోటి సురేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పెళ్లిరోజు వేడుకలను ఘనంగా జరిపారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు

- జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9 రైస్ మిల్లులను జప్తు చేసి, చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, 20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం మాట్లాడుతూ అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారుఅబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలి అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుంది అని అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ మంత్రిమండలిలో చెప్పారు నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీరజతోత్సవంజరుగుతుంది.మహాకుంభమేళ తరహాలో రజతోత్సవ సభ జరుగుతుంది అన్నారు.25 వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి అన్నారు. శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించింది సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించాము అని తెలిపారు .అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాము అన్నారు. ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు చేశామన్నరు.కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ పై చేసిన పోరాటానికి దిగొచ్చింది అని తెలిపారుఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అన్నారు.ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయి అని అన్నారు.ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయి ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుషపద జాలంతో ముఖ్యమంత్రి అసభ్యకరంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చరిత్రలో వ్యాఖ్యలు నల్ల మరకగా ఉండి పోయింది అన్నారు.

# జై బాపు, జై భీమ్

- జై సంవిధాన్ ను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం రెంజల్ :** సాటాపూర్ రైతువేదికలో శుక్రవారం మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్, కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ. జై బాపు కార్యక్రమంలో భాగంగా 1925 సంవత్సరంలో మహాత్మా గాంధీ అంతర్జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వంగా ఉందని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి కల్పించిన మహనీయులు మహాత్మా గాంధీ 75 సంవత్సరాలు గడిచి స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. జై భీమ్ లో భాగంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సమావేశంలో అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు అభివృద్ధి చెందే విధముగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని గుర్తు చేశారు. నవీపేట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెట్రోల్ పంపు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను ఇందిర క్రాంతి పదం ద్వారా మహిళల ఆధ్వర్యంలోనె చేపట్టే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఒకటవ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు చేరే విధంగా చూడాలని తాహర్ బిన్ హందాన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కన్వీనర్ సుమన్, మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరా, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మొయినొద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజు, రాములు, జావిద్, బాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరసయ్య, నీల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోక్కుల సాయిలు, పార్టీ కార్యకర్తలు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీపిసి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**చట్టం రామగుండం :**ఎన్టీపిసి రామగుండం (ఆర్&టీ) నీటి సంరక్షణ, అవగాహనను ప్రోత్సహించే లక్ష్యంతో అర్థవంతమైన కార్యక్రమాల శ్రేణితో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ వేడుకలో నీటి సంరక్షణపై ఆన్‌లైన్ రచన పోటీ జరిగింది. ఈ పోటీలో ఎన్టీపిసి ఆర్&టీ ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఉద్యోగుల జీవిత భాగస్వాములు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్&టీ) చందన్ కుమార్ సమంత సాంప్రదాయ దీపం వెలిగించి e కార్యక్రమం అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో రామగుండం జీఎం (ఓ&ఎం) ఏ ఆర్ దాష్, జీఎం (ఆపరేషన్స్) కెసి సింఘా రాయ్ వంటి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ (EPTRI)లో ప్రధాన శాస్త్రవేత్త, సాంకేతిక సలహాదారు డాక్టర్ ఎన్. రవీంధర్ ఒక జ్ఞానోదయ అవగాహన ప్రసంగం చేశారు. డాక్టర్ రవీంధర్ "నీటి ప్రాముఖ్యత, ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత" అనే అంశంపై ప్రసంగించారు, స్థిరమైన నీటి నిర్వహణ, పరిరక్షణ పద్ధతుల యొక్క కీలకమైన అవసరాన్ని చెప్పారు. రచన పోటీలో పాల్గొన్నవారు పంచుకున్న ఆలోచనాత్మక సహకారాలు, వినూత్న ఆలోచనలను గుర్తించి, బహుమతి పంపిణీ కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

# గిర్దావర్ ని సన్మానించిన రేషన్ డీలర్లు



చట్టం భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఇటీవల నూతనంగా వచ్చిన మండల, గిర్దావరు శివరామకృష్ణను రేషన్ డీలర్ల తాసిల్దార్ జాలి సునీత మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్లు అందరూ కూడా సకాలంలో షాపులు తీసి ప్రభుత్వం చేపట్టే టటువంటి సన్నబియ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంతేకాకుండా ఎట్టి పరిస్థితిలో మీ దగ్గర ఉన్నటువంటి దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయకూడదని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఎస్ నుండి బియ్యం తూకం లేకుండా బియ్యం వేస్తున్నారని అంతేకాకుండా చినిగిన బస్తాలను వేస్తూ సన్నబియ్యం తూకంలో తక్కువ రావడం వల్ల రేషన్ షాపు డీలర్లు చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని కావున ఇట్టి విషయాన్ని జెసి వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలకిషన్, జిల్లా కోశాధికారి గడ్డం రాజేందర్, గంగాధరి రాజు, పెళ్లి సునీత రామ్ రెడ్డి, బొచ్చు లక్ష్మి ప్రభాకర్, రక్తాన్ని గోపాల్ రావు, గంగరవెని రవీందర్, మంద నరేష్, యారా ఆనంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారి డైరీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ అసోసియేషన్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాబురావు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పుష్ప, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వీయరక్షణ నేర్చుకోండి – ధైర్యంగా ముందుకు సాగండి.!

- నేటి యువతకు న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ శక్తివంతమైన శిక్షణ
- అత్మరక్షణే అసలైన ఆయుధం – కోచ్ అహ్మద్ ఖాన్
- కత్తులతో ఎదుర్కొనే ధైర్యం – విద్యార్థులకు ప్రత్యేక కోర్సు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** ప్రస్తుతం స్వీయరక్షణ ఎంతో ముఖ్యమైన అంశంగా మారింది. భవిష్యత్తులో ఏవైనా అపాయకర పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని కలిగి ఉండాలి. ఈ విషయాన్ని అవగాహన చేసుకుని, షాద్ నగర్‌లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కుంగ్ ఫు లో కొత్త విద్యలు నేర్చుకుంటున్నారు.ఈ అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో విద్యార్థులకు కత్తులను ఉపయోగించి స్వీయరక్షణ శిక్షణ అందిస్తున్నారు. దుండగులు కత్తులతో దాడి చేసినప్పుడు ఎలాంటి వ్యూహంతో రక్షించుకోవాలో నేర్పిస్తున్నారు. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో అమ్మాయిలకు ప్రత్యేకంగా ఇలాంటి శిక్షణ ఎంతో అవసరమని కోచ్ అహ్మద్ ఖాన్ తెలియజేశారు.ఇప్పటికే అశ్రీత, దినేష్‌లాంటి విద్యార్థులు ఈ శిక్షణలో రాణిస్తూ ఉన్నారు. మరి ఆలస్యం ఎందుకు? విద్యార్థులు, అమ్మాయిలు స్వీయరక్షణ విద్యలో ప్రావీణ్యం సాధించడానికి ముందుకు వచ్చి శిక్షణ పొందండి అని మాస్టర్ పిలుపునిస్తున్నారు.

# వడదెబ్బతో రైతు కూలి మృతి



**చట్టం భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన కత్తిగ మోళ్ల శంకర్ (52) అనే రైతు కూలీ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. శంకర్ ఓ రైతు వద్ద వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. ప్రస్తుతం రబీ సీజన్ లో సాగు చేస్తున్న మొక్క జొన్న పంటకు నీరు ఇస్తున్నాడు. గత ఐదారు రోజులుగా కూలీ రైతు నిత్యం మొక్క జొన్న పంటకు నీరు పెడుతున్నాడు. శుక్రవారం సైతం దినమంతా ఎండలో నీరు ఇస్తుండగా.. ఒక్కసారిగా చేనులో అస్వస్థతకు గురై మృతి చెందారు. చుట్టూ పక్కల రైతులు గమనించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెందారు. మృతుడికి భార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** బోర్లంగ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ సైన్యం ఆధ్వర్యంలో జామే మసీద్ లో ఘనంగా ఇఫ్తార్ పార్టీని ఏర్పాటు చేశారు బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి కేజీఎఫ్ యూత్ సభ్యులు బోర్లం జామేమసీదులో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రావణి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్ అని ఆమె అన్నారు. ఈ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష చివరి శుక్రవారం రోజు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని బోర్లం గ్రామ ప్రజలు ఆయు:రారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ కుటుంబ సభ్యులతో ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని ఆమె ప్రార్థించారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్బర్, దడిగే హైమద్ మహబూబ్, హర్షద్ ఖాన్ ,సయ్యద్ మంజూర్ సయ్యద్ నిస్సార్, మౌలానా సయ్యద్ అన్సార్, సాబీర్ ఖాన్, సయ్యద్ నబి సయ్యద్ అమీన్ సయ్యద్ నయీమ్, గుజ్జర్ రంజిత్ ఇమ్రాన్ జుబేర్ ఖాన్, ఆరిఫ్, ఇలియాస్ మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ రెడ్డి పోతురాజు లింగం సాయిలు మన్నె బర్లం బొప్పని శీను మన్నే చెక్కరి అనిల్ మాజీవార్డ్ మెంబర్ జీవన్ దొంతుల రాజశేఖర్ గుజ్జరిబన్నీ కాజా ఆసిఫ్ బబ్లు అయుబ్ సయ్యద్ సమీర్ సయ్యద్ దావూద్ సయ్యద్ హర్షద్ బోర్లం క్యాంప్ హాజీ మౌలానా మైనారిటీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా మండల కేంద్రంలోని జమ మస్జీద్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తిమీర్ కార్ లక్ష్మణ్, మాజీ కోఆర్డినేటర్ పిట్ల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట రాజు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఇంతియాజ్ , చింతకుంట మాజీ సర్పంచ్ విమల లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాసాయ గౌడ్, వీడీసీ చైర్మన్ బిల్లా పోతిరెడ్డి, సీనియర్ నాయకులు బిల్లా రాజశేఖర్ రెడ్డి, సైనాపురం నర్సారెడ్డి, మీసేవ సతీష్ రెడ్డి, ఏంటికిల శంకర్, పలంచ రామ్ రెడ్డి, గజ్జి నారాయణ, షేక్ జలీల్, మాజీ కోఆప్షన్ షేక్ ఫెరోజ్, షేక్ మాటీన్, ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM